RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and register.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టీన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 | సంచిక :251 | హైదరాబాద్ | శనివారం,నవంబర్ 23, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



# ఫార్మా కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ...

హైదరాబాద్ : దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్? బాబుతో సంప్రదింపులు జరిపారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది.ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్స్టెన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్? రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్? రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్?మోహన్? రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలి

- ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలి
- అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలి
- ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం సభ
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- పండుగ వాతావరణం లో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహిణ.
- రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- సమావేశానికి హాజరైన మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ విషయా సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రజా విజయోత్సవాలా నిర్వహణపై వివిధ శాఖల కార్యదర్శుల సలహాలు, సూచనలను డిప్యూటీ సి.ఎం స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా జోంగ్టు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమీషనర్లు సి.వీ ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ఫైర్సర్వీసుల డీజీ నాగి రెడ్డి, సి.ఎం. ఓ అధికారులు షా నవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రీ వివిధ శాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు హాజరయారు.



## ప్రజావాణి వల్ల అందిన ఎలక్ట్రికల్ ఆటో

హైదరాబాద్ ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారుడు మేథరి అశోక్ఎలక్ట్రికల్ ఆటోలో ప్రయాణించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్ ముఖ్యమంత్రి ప్రజావాణి వల్ల హైదరాబాద్ లోని ఎర్రగడ్డకు చెందిన ఎస్సి యువకుడు మేథరి అశోక్ కు స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందింది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోను అశోక్ తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లను ఎలక్ట్రికల్ ఆటోలో ఎక్కించుకొని అశోక్ సవారి చేశారు. ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్ కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరు అయింది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించి పోవడం వల్ల ఆటో ఇవ్వడం కుదరదని డీలర్ చెప్పారు.దీంతో అశోక్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. ఎలక్ట్రికల్ ఆటో ద్వారా రోజుకు కనీసం ఒక వేయి రూపాయలు సంపాధించుకుంటున్నట్లు మేథరి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ కు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రపంచ నేతలతో ప్రధాని నరేంద్ర మోడీ ఇష్టాగోష్ఠులు

**ఐదు రోజుల్లో మూడు దేశాల్లో పర్యటించిన ప్రధాని**

న్యూఢిల్లీ నవంబర్ 22 : ప్రధాని నరేంద్ర మోడీ ఐదు రోజుల పాటు మూడు దేశాల్లో జరిపిన పర్యటనలో 31 ద్వైపాక్షిక భేటీలు, ప్రపంచ నేతలతో ఇష్టాగోష్ఠులలో పాల్గొన్నారని అధికారులు శుక్రవారం వెల్లడించారు. నైజీరియాలో ఆ దేశ అధ్యక్షుపితో ద్వైపాక్షిక సమావేశం. బ్రెజిల్లో జి20 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో పది ద్వైపాక్షిక సమావేశాలు, గయానాలో పర్యటన సమయంలో తొమ్మిది ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయి. బ్రెజిల్లో ఆ దేశ నేతలతో ద్వైపాక్షిక భేటీలతో పాటు. ఇండోనేషియా, పోర్చుగల్, ఇటలీ, నార్వే, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డమ్, చిలీ, అర్జెంటీనా, ఆస్ట్రేలియా అధినేతలతో కూడా మోడీ సమావేశం అయ్యారు. వాటిలో ఇండోనేషియా అధినేత ప్రబొవో సుబియాంతో, పోర్చుగల్ నేత లూయి మాంటెనెగ్రో, యుకె ప్రధాని కైర్ స్టార్మర్, చిలీ నేత గాబ్రియెల్ బోరిక్, అర్జెంటీనా నేత జేవియర్ మిలీతో ప్రధాని మోడీ మొదటిసారిగా ద్వైపాక్షిక సమావేశాలు జరిపారని అధికారులు వివరించారు.బ్రెజిల్లో సింగపూర్, దక్షిణ కొరియా, ఈజిప్ట్, యునైటెడ్ స్టేట్స్, స్పెయిన్ నేతలతోను, యూరోపియన్ యూనియన్ నేత ఉర్సులా వాన్ డెర్ లెయెన్, ఐక్యరాజ్య సమితి (యుఎన్) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్లుటిఒ) అధిపతి టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్, ఐఎంఎఫ్కు చెందిన క్రిస్టలినీ జార్జీవా, గీతా గోపీనాథ్ వంటి వివిధ అంతర్జాతీయ సంస్థల అధిపతులు, ఎగ్జిక్యూటివ్లతో కూడా మోడీ ఇష్టాగోష్ఠులు నిర్వహించారు. గయానాలో గయానా, డొమినాకా, బహమాస్, ట్రినాడాడ్ టొబాగో, సురినామ్, బార్బడోస్. ఆంటిగ్వా బార్బుడా, గ్రెనడా, సెయింట్ లూషియా అధినేతలతో మోడీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారని అధికారులు తెలియజేశారు.



# నైపుణ్య శిక్షణతో యువతకు ఉపాధి బాట

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



శిక్షణా అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న కలెక్టర్

అదిలాబాద్ నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి ) : ఏటా వేల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలతో బయటకొస్తున్న సరైన ఉపాధి లభించడం లేదని, అలాంటివారు ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉపాధికి బాటలు వేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యువజన సర్వీసుల శాఖ సెట్విన్ ఆధ్వర్యంలో నైపుణ్య కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు 3 నెలల పాటు ఉచిత శిక్షణా ఇవ్వగా శుక్రవారం శిక్షణా పొందిన అభ్యర్థులకు కలెక్టర్ రాజర్షి షా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత నిరుద్యోగులుగా మిగిలిపోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత నైపుణ్య శిక్షణతో ఉపాధి బాటలు వేసేందుకు కృషి చేస్తున్నాయని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి రంగాల్లో రాణించాలంటే తప్పనిసరిగా ఆయా రంగంలో నైపుణ్య శిక్షణ తప్పనిసరి అవుతుందని అన్నారు. శిక్షణా కేంద్రం లో టైలరింగ్, కంప్యూటర్, సీసీ కెమెరాలు, మొబైల్ రిపేరింగ్, మరియు కంప్యూటర్ శిక్షణ, రిఫ్రిజరేటర్, ఎయిర్ కండిషన్ లలో 3 నెలల కాల పరిమితులలో శుధిక్షుతులైన అభ్యర్థుల ద్వార శిక్షణా ఇవ్వడం జరుగుతుందని, నిరుపేద యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీనిద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ఇప్పటి వరకు ఐటిడిఎ, ఉమెన్ వెల్ఫేర్, స్పాన్సర్డ్ చేయబడిన విద్యార్థులకు శిక్షణా ఇవ్వడం జరిగిందని అన్నారు. మూడు నెలల శిక్షణలో 120 మంది యువత శిక్షణా పొందారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా పొందిన వారిని పరిచయం చేసుకొని నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ఓ వెంకటేశ్వర్లు, బి డబ్ల్యు సవిత, ఫ్యాకల్టీ, సిబ్బంది, ప్రిన్సిపాల్ రవీందర్, వై టి సి ఇంఛార్జ్ బల్ రాం, లలిత, సాగర్, విశాల్, సునీల్, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ కట్టడికే విద్యాలయాల్లో ప్రహరీ క్లబ్‌లి ఎస్సై ప్రమోద్ కుమార్



శాయంపేట, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): విద్యార్థులు మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ విద్యార్థులకి సూచించారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, వీరితోపాటు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి పాల్గొని ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా దూరంగా ఉండాలని, చదువే ఒక లక్ష్యంగా ఎంచుకొని, మీ భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో పెట్టుకున్న ఆశయాలను నిలబెట్టాలని విద్యార్థులకి సూచించారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారనే విషయం విద్యార్థులు గమనించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకే మండలంలోని అన్ని గ్రామాల ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నామని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కీరణ్మయి, విజయ,రఘు, విజయ్ కుమార్, కమలాకర్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు టైం స్కూల్ విద్యార్థులు ఎంపిక విద్యార్థులను అభినందించిన డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి



సాగర్ నియోజక వర్గం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి )ఈ నెల 23,24,25,తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే ఎస్ జి ఎఫ్ యు .17 నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు కు హాలియా టైం పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నా అశ్వర్య విదర్థిని దత్తు అనే విద్యార్థి ఎంపిక కావటం జరిగింది. రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి అని ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి కత్తి కోటిరెడ్డి పి.ఈ.టీ లు విద్యార్థులు ను అభినందిచటం జరిగింది

# పైసాబజార్ 'క్రెడిట్ కార్డ్ రివార్డ్ కాలిక్యులేటర్' ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 22, 2024: వినియోగదారులు వివిధ లావాదేవీల్లో సరైన క్రెడిట్ కార్డును ఎంచుకునేందుకు వీలుగా 'క్రెడిట్ కార్డ్ రివార్డ్ క్యాలిక్యులేటర్' ను ప్రారంభించామని పైసాబజార్ క్రెడిట్ కార్డ్స్ హెడ్ రోహిత్ చిబ్బర్ తెలిపారు. ఈ క్యాలిక్యులేటర్ జర్నీ, షాపింగ్, డైనింగ్, కిరాణా, ఇంధనం మొదలైన వాటితో సహా వివిధ సందర్భాలలో ఖర్చు చేసినప్పుడు సంపాదించగల రివార్డ్‌లపై స్పష్టమైన వీక్షణతో కాలిక్యులేటర్ ఉండనుందన్నారు. ఇది వివరాలు తెలుసుకోవడానికి, పోల్చుకోవడానికి, గరిష్ట రివార్డును పొందడానికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని సెకండ్లలో అందిస్తుందన్నారు. రివార్డ్ క్యాలిక్యులేటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో ఎక్కువ మంది ఎదుర్కొంటున్న పెద్ద సవాలును పరిష్కరించనున్నామని తెలిపారు. రివార్డుల కోసం ఏ కార్డు ఉపయోగించాలో స్పష్టత లేకపోవడం పెద్ద లోపమన్నారు. వినియోగదారులు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం మా లక్ష్యమన్నారు. వినియోగదారులు వివిధ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి లావాదేవీకి గరిష్ట విలువను అందించే వాలెట్ నుంచి సరైన కార్డ్‌ను ఎంచుకోవడంలో సహాయపడటంలో కాలిక్యులేటర్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇది నెలవారీ లేదా వార్షిక రివార్డ్ సంపాదన, అత్యధిక రివార్డులను అందించే బ్రాండ్‌లు, ఖర్చుల కోసం రివార్డ్ పాయింట్‌ల వివరణాత్మక బ్రేక్‌డౌన్‌ను అందిస్తుందని తెలిపారు. వినియోగదారుల కార్డుల సామర్థ్యాన్ని పూర్తిగా అర్థం చేసుకునేలా చేయడానికి ఇంటి అద్దె, ప్రభుత్వ లావాదేవీలు, యుటిలిటీ బిల్లులు, నగల కొనుగోళ్ల వంటి మినహాయింపులను గుర్తిస్తుందన్నారు. ఈ ఫీచర్ వినియోగదారులకు తమ కార్డుతో గరిష్ట ప్రయోజనాలు పొందే మార్గంపై సమగ్ర సమాచారాన్ని అందిస్తుందన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలు చేయడం ధ్యేయమన్నారు. ఆర్థికంగా మెరుగుపడేలా స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడడం ఈ సంవత్సరానికి సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉందన్నారు. ప్రతి కార్డు సమగ్ర సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడం ద్వారా.. ప్రతి వినియోగదారుడు ప్రత్యేక వ్యయ విధానాలకు అనుగుణంగా స్మార్ట్ ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రివార్డ్ కాలిక్యులేటర్ చెకింగ్ కోసం : https://www.paisabazaar.com/cards/rewards

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



లక్షెట్టిపేట నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి ) రాష్ట్రస్తాయి బాక్సింగ్ పోటీలకు ఎంజేపీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. గురువారం మంచిర్యాల మోడల్ స్కూల్ లో జరిగిన అండర్-17,19 బాక్సింగ్ జోనల్ మీట్ పోటీలలో స్థానిక ఎంజేపీ బాయ్స్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపికయ్యారని ఎస్ ఎఫ్ జి సెక్రటరీ ఫణిరాజా ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ సంతోషం వ్యక్తం చేసారు, లక్సెట్టిపేట్ ఎంజేపీ బాయ్స్ ఏ పోటీలో అయినా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి లక్సెట్టిపేట్, ఉమ్మడి ఆదిలాబాద్ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ఇందుకు కృషి చేసిన పిడి , పి ఈ టి లను అభినందనలు తెలిపారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎస్సై రాజేష్ కి ఘనంగా సన్మానం



పినపాక నియోజకవర్గం,నవంబర్22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ ఘనంగా సన్మానించారు. మండలంలో ఉన్న పాస్టర్స్ అనేక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నాట్లు, పాస్టర్లపై అనేకమైన దాడులు తమపై చేస్తున్నారని దాడులను భద్రతల విషయంలో పాస్టర్స్ కు, సంఘాలకు సహకారం అందించాలని కోరారు . స్పందించిన ఎస్సై రాజేష్ మాట్లాడుతూ అన్ని విషయాలలో పాస్టర్స్ కు తనసహకారంగా అందిస్తానని తెలిపారు. రానున్న డిసెంబర్లో క్రిస్టమస్ పండుగలు ఘనంగా జరుపుకోవాలని గ్రామములో ఉన్న ప్రజలందరికీ ఏటువంటి ఇబ్బందులు కలిగించొద్దని అందరూ మంచిగా క్రిస్మస్ సంబరాలు జరుపుకోవాలని కోరారు. పాస్టర్ సిహెచ్ జాన్సన్ మాట్లాడుతూ వారి సేవకులందరికీ సహాయ సహకారాలు ఎంతో అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే జాన్ రాజ్ సెక్రెటరీ కె మహేష్ ట్రెజరర్ ఎం కళ్యాణ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ పి జాన్ మార్క్ జి బాబురావు జి రాఘవులు జి. విశ్వాస రావు పి ఎడమయ్య తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ రాములు దయాల్



అలంపూర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) అయిజ మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రతి రోజు అత్యంత బాధ్యతతో చేయించాలని మండల విద్యాధికారి దయాల రాములు అన్నారు. టీచర్లు అందరూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. దుమ్ము ధూళి లేని బియ్యం కడిగి భోజనం వండే విదంగా జాగ్రత్త తీసుకోవాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేట్లు చూసుకోవాలని, బ్యాలు, కారం, నూనె ఇతర సామాగ్రి నాణ్యత కలిగినవి ఉండాలన్నారు. పండ్లు తాజాగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా గుడ్లు ఇచ్చే రోజు చెడిపోని వాటిని ఉపయోగించాలని, వాటిను బాగా ఉడక పెట్టాలి. పరిశుభ్రమైన స్థలములో విద్యార్థులు భోజనం చేయాలన్నారు. సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేయాలి. చేతులు శుభ్రంగా కడుక్కోనే సౌకర్యం ఉండాలి. ఈ మొత్తంను హెడ్మాస్టర్, స్టాఫ్ దగ్గర ఉండి పర్యవేక్షణ చేయాలని మండల విద్యాధికారి తెలిపారు.

### ముత్తంగిలో మెదక్ ఎంపీకి ఘన స్వాగతం పలికిన నేతలు

జహీరాబాద్, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జహీరాబాద్ శివాలయానికి వీచేస్తున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్ చెరు మండలం ముత్తంగి ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ల కార్తీక మాస వనభోజనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సంగారెడ్డి జిల్లా, /పటాన్చెరు టౌన్ ,నవంబర్22(వుదయం ప్రతినిధి): కార్తీక మాసం పురస్కరించుకొని వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం బీరంగుడా వద్ద ఆదివారం 24 నవంబర్ 2024 రోజున ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ బంధువులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు బసవరాజ్ గారు, నీలకంఠప్ప గారు, నాగరాజుగారు, చంద్రశేఖర్ రాజు , ఓంకార్ గారు, అభినయ్ గారు , ప్రశాంత్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ వైద్య మిషన్ కేంద్ర సహాయ కార్యదర్శి డా. సరోజ్ కుమార్ కు ఢిల్లీలో వినతి

**తెలంగాణా 2వ ఏఎన్ఎం అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు పదాల మమత**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ( వుదయం ):తెలంగాణాలో జాతీయ హెల్త్ మిషన్ విభాగంలో రెండవ ఏఎన్ఎం లుగా గత 18 సంవత్సరాలుగా 30 రకాల విధులను పల్లెల్లో, పట్టణాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్నమని మాకు ఎలాంటి వ్రాత పరీక్షా లేకుండా రెగ్యులర్ చేయాలని తెలంగాణ 2వఏఎన్ఎం ల అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు పదాల మమత జాతీయ హెల్త్ మిషన్ కేంద్ర సహాయ కార్యదర్శి డాక్టర్.సరోజ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మమత ఢిల్లీలోని జాతీయ హెల్త్ మిషన్ కేంద్ర కార్యాలయానికి వెళ్లి సరోజ్ కుమార్ కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ మొదటి ఏ ఎన్ ఎం లతో సమానంగా 10 ఏళ్లకు పైగా రెండవ ఏఎన్ ఎం లు జాతీయ వైద్య మిషన్ లో వివిధ రకాల సేవలందిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండవ ఏఎన్ఎం , యూపిహెచ్సి , కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లో తెలంగాణాలో 6 వేల మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని అందులో గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ లో 1930 పోస్టులు మాత్రమే వేసి,మిగతవాటిని విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. 2014 వరకు ఉద్యోగంలో ఉన్నవారిని రోస్టర్ ప్రకారం సీనియారిటీని పరిగణలోకి తీసుకుని రెగ్యులరైజ్ చేయాలని మమత కేంద్ర వైద్య మిషన్ సహాయ కార్యదర్శిని కోరారు. 10 ఏళ్లకు పైగా విధులు నిర్వహిస్తు 50 ఏళ్ళు దాటినవారు చాలామంది రిటైర్మెంటుకు దగ్గరగా ఉన్నారని చెబుతూ ఇప్పటి జనరేషన్ ప్రకారం సెకండ్ ఏఎన్ఎంలు పరీక్షల్లో పోటీ పడలేరని, డాక్టర్ల మాదిరిగానే ఎలాంటి వ్రాత పరిక్షాలేకుండా మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని మమత విజ్ఞప్తి చేశారు. జాతీయ వైద్య మిషన్ లో పనిచేస్తున్న వారిని దేశంలోని మాణిపూర్, ఒడిస్సా, తమిళనాడు ప్రభుత్వాలు ఎలాంటి పరీక్షా లేకుండా రెగ్యులర్ చేశారని,అలాగే తెలంగాణాలో పనిచేస్తున్న మమ్మల్ని సైతం రెగ్యులర్ చేసి ఆదుకోవాలని మమత కోరారు.
2వ ఏ ఎన్ ఎం ల సమస్యల పట్ల జాతీయ వైద్య మిషన్ కేంద్ర సహాయ కార్యదర్శి డాక్టర్ .సరోజ్ కుమార్ సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో 40వ రోజు అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, వుదయం (నవంబర్ 22) తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 40,వ రోజు అన్న దాతలుగా లిశ్రీ హరి హర పుత్ర అయ్యప్ప భక్త బృందంలి కోదాడ వారు వ్యవహరించినారు,కార్యక్రమం యరసాని మన్మధ కుమార్,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,ఆశీర్వాదం, కతిమాలా లింగయ్య,జంగా శ్రీను తదితరులు,మరియు ఈరోజు సుమారుగ దీక్షా స్వాములు, భక్తులు సుమారుగా 180 మంది భక్తులు పాల్గొన్నారు...

## సాదాసీదా జీవనులు

పస్తులు ఉండగలరు
నీతి విడవలేరు
దారి తప్పలేరు
కూలీ చెయ్యగలరు
చేయి చాచలేరు
అసత్యమాడి పని ఎగ్గొట్టరు
శ్రమని ఇష్టపడతారు
అందరిలో మనము
మనతో అందరూ సిద్ధాంతము
సాదాసీదా జీవనులు
అమూల్య మణులు
సంస్కార రత్నాలూ
వజ్రవైడూర్యాలు
సదా ప్రశాంతము, నిశ్చలము
నిర్మలము, తేజోమయము
లౌక్యులకన్నా వివేకులు
తాత్కాలికుల కంటే జ్ఞానులు
సుదీర్ఘ ప్రయాణికులు
దూరదృష్టి కలవారు
ధీరులు వీరులు
దౌర్జన్యానికి ఎదురు తిరుగుతారు
ప్రేక్షక పాత్ర వహించారు
మాటలు స్వల్పము
చేతలు ఘనము
పరోపకారులు కార్యసాధకులు
నిరంతర చైతన్యవంతులు
వారి నడతే ప్రపంచ సందేశము
అందరమూ అనుసంధానము
అందరమూ ఒకటే
వసుధైక కుటుంబకము
సర్వేజనా సుఖినోభవంతు

సీతా రామ రాజు సనపల

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మద్ది లింగయ్య సేవలు మరువలేనివి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య
- మద్ది లింగయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్మికులు



నల్లగొండ నవంబర్ 22(వుదయం ప్రతినిధి): సిపిఎం నాయకులు, చిట్యాల రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) మాజీ అధ్యక్షులు కా, మద్ది లింగయ్య జీవితాంతం కార్మిక వర్గ పక్షపాతిగా ఉన్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. నల్లగొండ జిల్లా, చిట్యాల లో శుక్రవారం నాడు కా, మద్ది లింగయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి, స్థూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల లో సిపియం ఆధ్వర్యంలో జరిపే పేదల ఇండ్ల స్థలాల పోరాటంతో పాటు, రైస్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం లింగయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

లింగయ్య ఆశయ సాధన కోసం ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య,కడగంచి నర్సింహ, సిఐటీయు నాయకులు బాతుక మల్లారెడ్డి,బద్దుల రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో బోనస్తో కలిపి కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తాం.

-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.
-మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల.



ఖానాపురం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధరతో బోనస్తో కలిపి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వరి ధాన్యమును కొనుగోలు చేస్తామని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మండల రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని హరితమిత్ర రైతు సంఘం, బుధరావుపేట గ్రామంలోని పద్మావతి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, ధర్మరావుపేట గ్రామంలోని గణపతి రైతుమిత్ర సంఘం, రంగాపురం గ్రామాలలోని శ్రీ హనుమాన్ రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ అధ్యక్షుడు ఆయా సంఘాల చైర్మన్ వైస్ చైర్మన్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ నియమ నిబంధన మేరకు రైతుల వరి ధాన్యం గింజ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో బోనస్ తో కలిపి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేస్తారని మండల రైతులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముకేశ్ చౌదరి మండల మైనారిటీ సేల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండల మాజీ యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాబ్, నాయకులు పరుచూరి సుబ్బారావు, మండవ ప్రసాదరావు, దేవినేని వేణుగోపాల్ రావు, గిరగని నర్సయ్య,గట్ల సుదర్శన్,సింగు రాజయ్య, షేక్ చాంద్ పాషా, రైతులు పసునూరు నర్సయ్య, ఏనుగుతల వెంకటనారాయణ, కుమార్,యాకయ్య, రవితోపాటు ఆయా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు ఆయా సంఘాల సభ్యులు అమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్దె ప్రజా ప్రభుత్వ ధ్యేయం



రాయపర్తి నవంబర్ 22 (వుదయం ప్రతినిధి ): మండలం, పెర్కవేడు గ్రామంలోని ప్రభుత్వ వరి ధాన్య%శీ% ఐకేపీ కొనుగోలు సెంటర్ లో ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చినా మాట నెరవేరుస్తు,రైతు రూణ మాఫి సన్న వరి ధాన్యానికి బోనస్ ఇస్తున్న సందర్భంగా,రైతులు,రైతు అనుబంధ సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రేడ్డి ,ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి చిత్ర పటాలకు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి క్షీరాభిషేకం చేసి,ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధి , రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతులకు రూ,,500 బోనస్ ఇస్తుందని,రైతు సంక్షేమనికి పెద్దపిఠ వేస్తూ ఏకాకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణ మాఫీ చేసిందని తెలిపారు,గతంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రోజుల తరబడి నిలిచి,దళారులకు రైతులు అమ్ముకునేవారని కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఆ పరిస్థితి ఎక్కడ లేదన్నారు, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,రాబోయే రోజుల్లో ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందనిన్నారు.ఈ కార్యక్రమంలోఏఎంసి డైరక్టర్ పులూరు దామోదర్,మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రేడ్డి, ఎనగందుల మురళి,కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు,మచ్చ లక్ష్మి నారాయణ,గ్రామపార్టీ అధ్యక్షులు తీగాలా సాయిలు,బండి కుమార్, రహీమ్, గడం సుధాకర్, రఫీ రైతు అనుబ%శీ%ధ సంఘాల నాయకులు, రైతులు,పార్టీ నాయకులు,ఐకేపీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహా సభను జయప్రదం చేయండి..

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ



వెంకటాపురం నవంబర్ 22 (వుదయం ప్రతినిది): వెంకటాపురం మండల కేంద్రము లో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కట్లచారి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ డిసెంబర్ నెల 6,7తేదీలలో ఏటూరు నాగారం లో జరిగే జిల్లా మహా సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకుపిలుపునిచ్చారు, ఈ మహా సభలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామని, అంతేకాకుండా పార్టీ పెరుగుదలకు కార్యాచరణ రూపొందించి, కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహా సభకు జిల్లాలో ఉండే కార్మికులు, ఉద్యోగులు వ్యాపారస్తులు,రైతులు,సహాయ సహకారాలు అందించి, మహాసభను విజయవంతం చేయాలని కోరారు . కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు , జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,వంకా.రాములు, మండల నాయకులు ఆదినారాయణ,చారి, మాణిక్యం, ప్రసాద్, బాబురావు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో భోగ శ్రీనివాస్.



ఖానాపురం నవంబర్ 22 (వుదయం ప్రతినిది): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బోగా శ్రీనివాస్ సందర్శించారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏవో సందర్శించి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని చెత్తా చెదారం తాలు పోళ్ళు లేకుండా శుభ్రం చేయాలని రైతులకు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగరాణి, కొనుగోలు ఇన్చార్జి వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం

- ఎమ్ పి డి ఓ.వెంకటయ్య



అలంపూర్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కార్యాలయం లో ఎమ్ పి డి ఓ. వెంకటయ్య శుక్రవారం అందరూ ఫీల్డ్ అసిస్టెంట్లతో, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేయనైనది. రాబోయే ఐదు నెలలలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనుల గురించి సమీక్షించనైనది. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్నందున, తేదీ26/11/2024 రోజున సంబరాలలో భాగంగా పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీలలో కొత్త పనులు ప్రారంభించాలని దానికి అనుగుణంగా ఎస్టిమేట్లు తయారు చేసుకోవాలని అందరు టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్ లాల్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసిస్టెంట్ల పాల్గొన్నారు.

# అక్రమంగా చెట్లు నరికి వేసిన వ్యక్తి బైండోవర్



జన్నారం,నవంబర్ 22(వుదయం విలేఖరి) అక్రమంగా చెట్లు నరికి వేసిన వ్యక్తిని బైండోవర్ చేసినట్లు జన్నారం ఇంచార్జి రేంజ్ అధికారి సుష్మారావు తెలిపారు.అక్రమంగా చెట్లు నరికివేతకు పాల్పడిన బాదంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజం ను స్థానిక తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి వద్ద బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా చెట్లను నరికి వేసినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదానికి 50వేల 16 రూపాయల విరాళం



నాగర్ కర్నూల్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు న్యూ పాతశాల సన్నిధానం స్వాములు గురువారం నాడు 50వేల 16 రూపాయలను తమ వంతు సహాయంగా విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. మండల కాలం పాటు నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం కావాలని న్యూ పాతశాల సన్నిధానం గురు స్వాములు ఆలయ మాజీ అధ్యక్షులు కందూరు తిరుపతయ్య, ఉపాధ్యక్షులు కంచుకట్ల రవిలు అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న కావున మాలా ధారణ స్వీకరించిన ప్రతి ఒక్క స్వామి తమవంతుగా ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించి గుడి కమిటీకి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి ఖానాపురం ప్రవీణ్ కుమార్ స్వామి , కోశాధికారి సునిగిరి సురేష్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు జి. ఎం. విజయ్ కుమార్ శాస్త్రి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ కు ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలను మంజూరు చేయాలి

- జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి



అలంపూర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): అలంపూర్ పట్టణ కేంద్రంలో హరితా హోటల్ లో విలేకరుల సమావేశం సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రథమ వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భంగా గత 11 నెలల కాలంలో సుమారు 15 ప్రభుత్వ ఏ టి సి/ప్రభుత్వ ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాలకు మంజూరు చేయటం జరిగింది. ఉదాహరణకు గత నెలలో హుజూర్ నగర్, మధిర నియోజకవర్గాలకు, మొన్న వేములవాడ పర్యటనకు ముందు వేములవాడ నియోజకవర్గానికి ప్రభుత్వ ఐ టి ఐ / ఏ టి సి వృత్తి విద్య కళాశాలను ముఖ్యమంత్రి మంజూరు చేశారు. మరి తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్టచివరి నియోజకవర్గం అయినా అలంపూర్ నియోజక వర్గానికి ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ వృత్తి విద్య కళాశాల అవసరం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజలకు వృత్తి విద్య కళాశాల ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం ఇష్టం లేదా అని అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ని అడగడం లేదా అని ప్రశ్నించారు. అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి అవసరమైన విద్య సంస్థలు ఏర్పాటుపై పూర్తి నిర్లక్ష్య ధోరణితో ఉన్నారు. కానీ ఇక్కడ ప్రజలకు వారి పిల్లలకు విద్య అవసరం అని అన్నారు. ఇక్కడ ప్రజలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు. అలంపూర్ నియోజకవర్గానికి అవసరమైన విద్యాసంస్థల ఏర్పాటుపై అసలు వారి దగ్గర ఏమైనా ప్రణాళికలు ఉన్నాయా అని అన్నారు. ఇప్పటికైనా ఆలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో అవసరమైన విద్యాసంస్థల ఏర్పాటుకై ముఖ్యమంత్రి ని కలవండి, మంజూరు చేయించండి లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం ఉపఅధ్యక్షులు రాజశేఖర్ శర్మ, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, నాగేశ్వర్ రెడ్డి, నాగ మల్లయ్య, జగన్ మోహన్ రెడ్డి, వినీత్, సుధాకర్ యాదవ్, మధుర వాణి, రంగస్వామి, లక్ష్మన్, రాము నాయుడు, దానరెడ్డి, బాబు తదితరులు పాలుగోన్నారు.

# హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చెయ్యాలి

- బొల్లు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి /నవంబర్ 22 వుదయం పతినిధి :- మోత్కూర్ టౌన్ లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లు యాదగిరి మాట్లాడుతూ....ప్రస్తుత పాలక పక్షాలు తమ ఇష్టనుసారంగా పెట్టిబడి దారులకు అనుకులంగా పాలన సాగిస్తున్నాయని, అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమాలను పక్కకు పెట్టి, పెట్టుబడి దారులకు, దోపిడీ దారులకు, అనుకూల విధానాలు తీసుకొచ్చి దేశాన్ని దివాలా తీస్తున్న, కేంద్ర ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని వెంటనే అమలు చెయ్యాలని, ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లక ముందే ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేసారు. రైతు రుణ మాఫి పూర్తి స్థాయిలో అమలు చేసి, రైతు భరోసా అందించాలని కోరారు. రైతులు పండించిన వరి, పత్తి పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేసి, రైతుల ఖాతల్లో డబ్బులు జమ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, పులిపలుపుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలో కోటి హరిద్ర గౌరమ్మల ఉత్సవం.

- నర్సంపేట ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో.



నర్సాపేట,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): నర్సంపేట ఆర్యవైశ్య సంఘం వాసవి మాత ఆలయంలో అధ్యక్షురాలు సింగరికొండ రజిని వారి కార్యవర్గం ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో కోటి హరిద్ర గౌరమ్మల కార్యక్రమాన్ని నిర్వహించినారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ జగమేలిన జగజ్జనని ఆ అమ్మకు రాముడికి ఉడత భక్తి లాగా ఆ జగమేలిన తల్లికి వాసవి మహిళా సంగం ఆధ్వర్యంలో కోటి హరిద్ర గౌరమ్మల ఉత్సవాన్ని ప్రారంభించారు. ఇంతింతయి వటుడింతై అన్నట్టు నర్సంపేట మహిళల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం ఎల్లలు లేనట్టుగా గ్రామం స్థాయి నుండి జిల్లాల స్థాయికి పాకి రాష్ట్రమంతా మహిళలు ఉత్సాహంతో ఆ అమ్మవారికి సేవలో మాకంటూ భాగ్యం కల్పించండి అంటూ లక్షలలో అమ్మవారి రూపమైన గౌరమ్మ తల్లిని చేస్తూ నర్సంపేట ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భాగ్య స్వాములు అవుతున్నారు. ఇట్లా చేపట్టిన కార్యక్రమంలో నర్సంపేట మహిళలు ముందుకు వచ్చి మాకంటూ భాగ్యం కూడా కల్పించాలని అమ్మవారి సన్నిధిలో దరిదాపుల 100కు తగ్గకుండా మహిళలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఉదయం 10 గంటల నుండి గౌరమ్మల సేవలో భాగస్వామి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం నుండి ఇమ్మడి పద్మ, స్రవంతి, మల్యాల కిరణ్ మై, గర్నపల్లి విజయ, వజిన పెల్లి శారద, బందారి విజయ, దుబ్బా శ్రీదేవి, మదనపల్లి రమాదేవి, మల్యాల అనూష, ధనలక్ష్మి, ప్రవళిక, స్వాతి, సునంద, రాజశ్రీ, హేమలత, తుమ్మలపెల్లి రాధిక, సునీత, భూపతి విజయలక్ష్మి, దివ్య, భాగ్యశ్రీ, స్వాతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు



జన్నారం,నవంబర్ 22(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా సివిల్ సప్లై డిఎం శ్రీలత, డిసిఎస్ఓ బ్రహ్మారావు జన్నారం మండలంలోని కలమడుగు,ఇందనపల్లి,పోనకల్ తదితర గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు.ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

# భాజాపా తోనే మారుమూల గ్రామాల అభివృద్ధి

## – ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

అదిలాబాద్ నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రత్యేక పథకాలతో మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి బాట పట్టనున్నాయని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు అన్నారు. శుక్రవారం అదిలాబాద్ మండలంలోని దివ్యగుడా, పొట్టాం లోద్ది గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వారు మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెడుతున్న నూతన పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నామని అన్నారు. విద్య, వైద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడమే ప్రధాన లక్ష్యమన్నారు. చించుఘాట్ నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. త్రీ ఫేస్ కరెంటు అందుబాటులో లేక సాగునీటి సౌకర్యాలు అందని పరిస్థితి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ, కొత్త స్కూళ్ల నిర్మాణం, ఉపాధ్యాయుల కొరత పరిష్కారం కోసం ప్రయత్నాలు



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిధుల మంజూరు జరుగుతోందన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, స్వయం ఉపాధి పథకాలను అందుబాటులోకి తీసుకురానుందని వివరించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి నిర్దిష్ట ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ గతంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు గెలిచిన తర్వాత తిరిగి ముఖం చూపలేదని మండిపడ్డ ఆయన, ఇప్పుడు ఎన్నికలు లేవు %-% కేవలం ప్రజల అభివృద్ధే మా ధ్యేయం అని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, ఈ నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ సమస్యలు నేరుగా తమ వద్దకు వచ్చి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం సంతోష్, దయాకర్, స్వామి, ముకుందరావు, రాజు, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## పి ఎ సి చైర్మన్ అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి ,నవంబర్22(వుదయం ప్రతినిధి): .ఇచ్చిన మాట ప్రకారం బడుగు,బలహీన వర్గాలకు అండగా ఉంటామని శే రిలింగంపల్లి శాసన సభ్యుడు అరికపుడి గాంధీ అన్నారు. శుక్రవారం తన పార్టీ కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ అనారోగ్య సమస్యలతో భదపడే ఐదు గురికి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి సుమారు రెండు లక్షల తొమ్మిది వేల రూపాయలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చక్కులను భాదిత కుటుంబాలకి అంద చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద,బడుగు వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. శేరి లింగంపల్లి ప్రజలందరి కి అండగా ఉంటూ, వారి సమస్యలను తీర్చటవే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో భాధ పడే ప్రజలకు అండగా ఉంటున్నామని అన్నారు. రనున్నారోజులల్లో ప్రభుత్వం తరుపున మరిన్ని సేవలను అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి,జంగయ్య యాదవ్,ప్రసాద్,అనిల్ రెడ్డి,రామచందర్,శ్రీహరి,పూర్ణ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొన్న రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ,నవంబర్22(వుదయం ప్రతినిధి): ప్రజలందరూ మండల దీక్ష ను పాటించి భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించటంసంతోష దాయకమని అన్నారు. ఈ రోజు లింగపల్లి డివిజన్, తారా నగర తుల్జా భవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి షేర్ లింగంపల్లి బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానసిక ప్రశాంతతకు,ఆరోగ్యానికి యిటువంటి దీక్షలు అవలంబించాలని వారన్నారు. ఈ పడిపూజ లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వములతో పాటు ఆంజనేయులు,విజయ్,శ్రీను భక్తులు విరివిగా పాల్గొన్నారు

# ఎస్టీ హాస్టల్ విద్యార్థిని లకు ఆంటీ బయాటిక్స్ పై అవగాహనా



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం ప్రతినిధి)
మహదేవపూర్ మండలకేంద్రంలోని యస్ టి బాలికల హాస్టల్ లొ శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యది కారిని డాక్టర్ సుస్మిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థి లకు అంటిబయాటిక్స్ వాడడం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు అంటిబయాటిక్స్ వల్ల కలిగే దుష ప్రాబావాలు, వాటి ఆవశ్యకత, వాడే డాక్టర్ అనుమతి తప్పనిసరి అని తెలిపుతూ ఆరోగ్యపు అలవాట్లు, హెల్త్ టిప్స్, వ్యక్తి గత పరిశుభ్రత, వ్యాదులు రాకుండా తీసువలసిన జాగ్రత్త లు, సీసనల్ వ్యాదులు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించి,కౌమరదశ బాలికలలొ ఆరోగ్య మార్పులకానుగుణంగా తీసుకోవలసిన ఆహార ము, జాగ్రత్తల గురించి తెలియ జేసీ రక్తహీనత అనారోగ్యం కలిగిన వారికి మాత్రలు పంపిణీ చేసి తదుపరి హాస్టల్ లోవంటగది భోజన శాల, పరిసరాల ను పరిశీలించి వైద్యది కారిని డాక్టర్ సుస్మిత తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమం లో డాక్టర్ హరిణి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏ ఎన్ యం హేమలత, వార్డెన్ సరిత, ఆశ వర్కర్స్ శైలజ, రుద్ర, మాధవి, ప్రేమలత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో వికలాంగుల ఆందోళన

జనగామ, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జనగామ కలెక్టర్ ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షకు దిగారు. వికలాంగుల కు వెంటనే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల నుండి పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటి ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

- విద్యార్థులతో కలిసి సౌకర్యాలపై ఆరా
- ఆత్మహత్యలు చేసుకొని భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచన
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే
- వైస్ ఛాన్సలర్ తో సమస్య ల పై చర్చ

బాసర నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి) బాసర ట్రిబుల్ ఐటీ ని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇటీవలే ట్రిబుల్ ఐటీ లో స్వాతి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెద్ద మొత్తంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఆయన బాసర ట్రిబుల్ ఐటీ కి వెళ్లి విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న విషయంలో ఆరా తీశారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఏదైనా సమస్యలుంటే తనకు నేరుగా కాల్ చేయాల్సిందిగా సూచించారు. ఏదైనా కష్టం వస్తే ఆత్మహత్య పరిష్కారం కాదని, సమస్యను తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యతో ఏదైనా సాధించగలుగుతామని, మనిషికి ఆస్తులు, అంతస్తుల కంటే విద్యనే ప్రాధాన్యమని చెప్పారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ట్రిబుల్ ఐటీ లో బోధన, క్రీడా, ఇతరత సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమావేశమయ్యారు.



విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న ప్లేస్మెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఏయే కంపెనీల్లో విద్యార్థులు ఉద్యోగాలకు సెలెక్ట్ అవుతున్నారన్న విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటీ అధ్యాపకులు ఎమ్మెల్యేకు కొన్ని సమస్యలను తెలియజేశారు. సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం విద్య పైనే ప్రధాన దృష్టి సారిస్తానని అందులో భాగంగానే పలుమార్లు ట్రిబుల్ ఐటీ ని సందర్శించడం జరిగిందని, సమస్యలపై మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఎంఎల్ఏ వెంట భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు వెంగల్ రావు తదితరులు ఉన్నారు.

# నర్సంపేటలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి ఆవిర్భావం.

నర్సంపేట ,నవంబర్22(వుదయం ప్రతినిధి): నర్సంపేటలో ఎర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి (టి ఆర్ ఎస్ యు) అనే సంఘాన్ని అన్ని మండలాల ఉద్యమ కారులు సమావేశం అయి నూతనంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా ఉద్యమాల గడ్డ అయిన నర్సంపేట నియోజక వర్గంలో టిఆర్ఎస్యు స్థాపించినట్టు దార్ల రమాదేవి తెలిపారు. తను మాట్లాడుతూ ఈ యొక్కసంఘం ఉద్యమ కారుల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతుందని 2001 నుండి ఉద్యమంలో పని చేసి నష్ట పోయినా ఉద్యమ కారులు అందరికి అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్యం ఉద్యమ కారులకు మేనిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను అమలు పరుచుటుకై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. త్వరలో గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుంటామన్నారు. నర్సంపేట లో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించి హక్కుల కోసం ఉద్యమిస్తుందన్నారు. ఈ సంఘం కే సి ఆర్ నాయత్వములో



పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చిక నర్సయ్య గౌడ్, బైరి తిరుపతిరెడ్డి, గుండెకారి రంగారావు, కుంచారపు వెంకటరెడ్డి, గాదే భద్రయ్య , గాదే జనార్ధన్ రెడ్డి, అప్పాల సుదర్శన్, డ్యాగల శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, తనుగుల సుధాకర్, కొర్ర గవర్ సింగ్, పెండ్యాల యాదగిరి, జమండ్ల చంద్రమౌళి, బానోత్ కిషన్ నాయక్, పల్నాటి సాంబయ్య, దొంగల సురేష్ వల్లెపు శ్రీనివాస్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆటల పోటీలు ప్రారంభించిన కలెక్టర్

దుబ్బాక, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): ప్రపంచ దివ్యాంగుల పోటీల సందర్భంగా సిద్ధిపేట జిల్లా కలెక్టర్ దివ్యాంగుల ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ ఆటలను కలక్టర్ ప్రత్యేక్షంగా తిలకించారు.

పోటీలలో కలెక్టర్ దివ్యాంగులతో కలిసి ఆడారు. అన్ని రంగాలలో దివ్యాంగులు ముందుకు రావాలని కోరారు.

ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలను దివ్యంగులకు అందేవిధంగా చూస్తానని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బోథ్, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.

శుక్రవారం నేరేడుగొండ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చోడ మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# ఘనంగా హజరత్ లాల్ షావలి బాబా దర్గా పంఖ ఊరేగింపు



యాదాద్రి భువనగిరి / భువనగిరి : నవంబర్ వుదయం ప్రతినిధి : పట్టణం లోని సమద్ చౌరస్తా వద్ద గల దర్గా హజరత్ లాల్ షా వలి బాబా రహేమతుల్లాహ్ అలై దర్గా పంఖ ఊరేగింపు, ముత వల్లి దర్గా, సేవకులు ఎండీ ఇంతియాజ్ ఎండీ ఇస్తియాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ... ప్రతి, సంవత్సరం లాగా ఈ సంవత్సరం, కూడ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే ఉర్సు ఉత్సవాలకు, సహకరించిన మున్సిపాలిటీ అధికారులకు సిబ్బంది కి, మరియు పోలీసు, బందోబస్త్ కలిపించిన అధికారులకు, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పంఖ కార్యక్రమంలో ఎండీ తాహేర్ ఘోరి, ఎండీ ఎండీ సలావొద్దీన్, ఎండీ ఫయాజ్, రెయ్యాన్, మొఖ్తార్ కావెరా నాజ్, రిదా, మరియం, ఎండీ ఆదిల్, ఎండీ రాషెద్ మౌలానా నసీమ్, షకీల్ హాజీ, బాబా, జావీద్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టునందు స్టెనో/టైపిస్టు, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జోగులాంబ గద్వాల్ లో స్టెనో/టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, చైర్మన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో / టైపిస్ట్ 1 (జనరల్), రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్)డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు దరఖాస్తులు రిజిస్టర్డ్ పోస్ట్ లేదా కోరియర్ ద్వారా ఈ నెల 28 సాయంత్రం 5 గంటల లోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు లపై స్టెనోగ్రాఫర్, రికార్డు అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు అని స్పష్టంగా రాయాలన్నారు. స్టెనోగ్రాఫర్/టైపిస్టు పోస్టుకు అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఆర్ట్స్, సైన్స్, కామర్స్ లేదా న్యాయశాస్త్రంలో డిగ్రీ సాధించాలన్నారు. అలాగే, టైపింగ్, షార్ట్హ్యాండ్ (120 wpm )లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని అన్నారు. రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 10వ తరగతి లేదా దానితో సమానమైన విద్యార్హత అవసరమని అన్నారు. దీంతోపాటు ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీలు రూ.400 డీడీ రూపంలో ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జోగులాంబ గద్వాల్ పేరున చెల్లించి డీడీ జతపర్చాలని పేర్కొన్నారు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, వివరాలకు ( https://ecourts.gov.in/JogulambaGadwal ) సంప్రదించాలని తెలిపారు.

# క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పల్టీ కొట్టిన టిప్పర్



రామకృష్ణాపూర్ /నవంబర్ 22(వుదయం ప్రతినిధి)క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం టిప్పర్ లారీ పల్టీ కొట్టింది. రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు వెళ్లే రహదారి మధ్యలో క్యాతనపల్లి రైల్వే గేట్ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. బ్రిడ్జిపై పనులు జరుగుతున్న సందర్భంగా ప్రమాదకరంగా మూలమలుపు ఉండడంతో టిప్పర్ లారీ బోల్తా పడింది డ్రైవర్ గట్టయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ లారీ స్టీరింగ్ ఒక్కసారిగా పట్టుకోవడంతో ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ తెలుపుతున్నాడు. ఏదేమైనప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో నడుస్తున్న వాహనాలు కండిషన్ గా ఉన్నాయో లేదో చూసుకోవాలని స్థానికులు చెబుతున్నారు. ఫ్లై ఓవర్ పై మూలమలుపు అతి ప్రమాదకరంగా ఉండడంతో రానున్న రోజుల్లో ఇంకెన్ని ప్రమాదాలు జరుగుతాయో అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

## తాలు,తప్ప లేని వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



జన్నారం,నవంబర్ 22(వుదయం విలేకరి) తాలు, తప్ప లేకుండా ఎండబెట్టిన ఎఫ్.ఏ.క్యు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ అక్రమ్ పేర్కొన్నారు. కిష్టాపూర్ గ్రామంలోని పలువురు రైతుల పంట పొలాలలో పంట కోతను హార్వెస్టర్ల ద్వారా కోయడాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోత సమయంలో హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడ్ 19 ఆర్.పి.ఎం ఉండేలా చూసుకోవడం ద్వారా తాలు తప్ప లేని నాణ్యమైన వడ్లను పొందవచ్చని,తూర్పార పట్టిన,తగిన తేమ శాతం వచ్చే వరకు ధాన్యాన్ని ఎండబెట్టిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వాసాల నరేష్,రవి, అనుమాల వేణు,గాజుల రవి,శ్రీను తదతరులు ఉన్నారు.

# కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి.



నర్సంపేట ,నవంబర్22(వుదయం ప్రతినిధి): వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో పిల్లల పార్క్ లో జరిగే కార్తీక వనభోజనాల కార్యక్రమ ఆహ్వాన పత్రికలను చెన్న రావు పేట మండల కేంద్రం లో మోకు దెబ్బ మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా కోశాధికారి, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గౌడ కులస్తుల ఆరాధ్య దేవత లైన కంట మహేశ్వరస్వామి, కౌండిన్య మహర్షి, రేణుక ఎల్లమ్మ, వనం మెసమ్మ లను పూజించుకొని గౌడులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విదంగా కార్తీక మాస పూజ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్, టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, మాజీ మంత్రి విరాసనోళ్ల శ్రీనివాస్ గౌడ్, కనకముడి స్వామి గౌడ్, మాజీ ఎం పి. బూర నర్సయ్య గౌడ్, స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరువుతున్నారని వరంగల్ జిల్లా గోపా కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ వనభోజనాలకు అధిక సంఖ్య లో గౌడ కులానికి చెందిన గీత కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, డాక్టర్స్, న్యాయ వదులు, జర్నలిస్ట్ లు, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ పిలుపు నీచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మదెల సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జోరు వీరయ్య గౌడ్, తాళ్ల పెల్లి కొమ్మలు, దొంతి బాబు, దొంతి సంతోష్, మాచర్ల ఎల్లగౌడ్, గోడిశాల సురేందర్ గౌడ్ , గాదెగోని సాంబయ్య గౌడ్, మచ్చిక సదానందం గౌడ్, పులి రమేష్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్, ముంజ శ్యామ్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో విద్య, వైద్యం,సానిటేషన్,భోజన వసతిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా,నవంబర 22(వుదయం ప్రతినిధి ):శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని వసతి గృహాల ఇన్చార్జిలతో వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ప్రతినిత్యం సందర్శిస్తూ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న (126) సంక్షేమ గృహాలు లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలని,చలికాలం దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్య, వైద్యం, సానిటేషన్, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు, హాస్టల్లో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చూడాలని ,పాములు, విష పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వంటశాలలో సిబ్బంది పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత వార్డెన్లు చూసుకోవాలన్నారు,స్థానాల గదులు, డైనింగ్ హాల్, స్టడీరూమ్స్, మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డిసిఓ వెంకటేశ్వర్లు, మండలాల ప్రత్యేక అధికారులందరూ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.





జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22( వుదయం ):గొల్లపల్లి మండలంలోని వెనుగుమాట్ల మరియుతిర్మలపూరు ఎండపల్లిమండలం లోని గుల్లకోట గ్రామంలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని మరియు ట్యాబ్ డేటా ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని కొనుగోలు సెంటర్లలో ఎలక్ట్రిక్ వెయిట్ మిషన్ ఎలాగా పనిచేస్తున్నాయని పరీక్షించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని.

తేమ వచ్చిన సన్నం దొడ్డు రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , ఆర్డిఓ, మధు సుధను, డి ఆర్ డి ఓ రఘువరన్ బిసి వెల్ఫేర్ సాయిబాబా,ఎమ్మార్వో , ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**





జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22( వుదయం ):ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ఆదేశించారు. శుకవారం గొల్లపెల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ & జూనియర్ (బాలికల) కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి భోజనం. అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు సరుకులు బియ్యాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ , బి సి వెల్ఫేర్ సాయి బాబా, ఎమ్మార్వో వరందన్ , ఎంపీడీవో , మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22( వుదయం ):గొల్లపెల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లను పరిశీలించారు. అనంతరం డాటా ఎంట్రీ తప్పులు లేకుండా పకడ్బందీగా ఎంటర్ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే టెక్నికల్ టీం దృష్టికి తీసుకెళ్లాలి తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధను, డిపిఓ, రఘువరన్, ఎంపీడీవో , మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చర్చిల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- 68 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి





ధర్మపురి,నవంబర్ 22(వుదయం విలేఖరి): చర్చిలో అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, సర్వ మతాల ప్రార్థనా మందిరాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలోని 34 చర్చిలకు సబంధించిన 2 లక్షల రూపాయల చొప్పున మైనార్టీ వెల్ఫేర్ ద్వారా మంజూరు అయిన 68 లక్షల రూపాయల చెక్కులను వర్క్ ఆర్డర్లను నియోజక వర్గంలో నీ చర్చి పాస్టర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చర్చిలకు సంబంధించి జీవో జారీచేసి పనులు చేయకుండా పెండింగ్ లో ఉండి తిరిగి ప్రభుత్వానికి వెళ్లిన డబ్బులను జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో మాట్లాడి వాటిని వెనక్కి తీసుకొచ్చి ఆ నిధులకు సంబంధించి సుమారు 68 లక్షల రూపాయలకు 34 చర్చలకు వర్క్ ఆర్డర్లను చర్చి పాస్టర్లకు పంపిణీ చేశామని,జి.ఓ నెం.75 ద్వారా 2022 లో 47 చర్చిలకు మొత్తం 96.50 లక్షల రూపాయలను గత ప్రభుత్వంలో మంజూరు చేస్తే అందులో కొన్ని చర్చలకు సంబంధించి పనులు పూర్తి చేసినా,మిగిలిన వాటికి వర్క్ ఆర్డర్లు ఇవ్వడం జరుగుతుందని,ఇంకా ఎవరికైనా డబ్బులు రానివారు ఉన్న,ఇచ్చిన జాబితాలో ఎవరి చర్చి అయినా లేకపోయినా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగంబట్ల.దినేష్, వేముల.రాజేష్,తాటిపర్తి.శైలెందర్ రెడ్డి,చీపిరిశెట్టి రాజేష్, జక్కు.రవీందర్,సింహారాజు ప్రసాద్, జె.సుముఖ్,రాందేని.మొగిలి,గుడ్ల.రవి,ఆసెట్టి. శ్రీనివాస్, అప్పం.తిరుపతి, గాజు.సాగర్, ఓజ్జాల.లక్ష్మణ్, రావర్తి.రమణ,నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గ పాస్టర్లు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే



ముషీరాబాద్, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ లో వాకర్స్ ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ను ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ శుక్రవారం ప్రారంభించారు. యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, వెంకటకృష్ణ, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావి మోటార్ దొంగలు అరెస్టు..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి)మండలంలో వ్యవసాయ బావిలో ఉన్న మోటార్లను కొంతకాలంగా దొంగతనాలకు గురికావడంతో,రైతుల నుంచి వచ్చిన పిర్యాదు మేరకు, డోర్నకల్ సిఐ రాజేష్, ఎస్ఐ వంశీధర్, ఎస్సై ఉమా పోలీస్ సిబ్బందితో కలిసి తోడేళ్ళగూడెం గ్రామ శివారు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద దొంగలించిన మోటార్లను ఆటో లొ తరలిస్తున్న ఐదుగురు దొంగలను పోలీసులు పట్టుకున్నారు డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు ,మాట్లాడుతూ.. సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒక గ్యాంగ్ తయారై గత నాలుగు నెలల నుండి మహబూబాబాద్ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా కలిసి మొత్తం 21, మోటర్లు దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు.. డోర్నకల్ మండలంలో దొంగతనాలకు తావు లేదని చిన్న సంఘటన జరిగిన ప్రజలు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, రైతులను ఇబ్బంది పెట్టి మోటర్లు దొంగతనాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. మోటర్లు దొంగలను పట్టించుకోవడంలో చక్యచక్యంగా వ్యవహరించిన, ఎస్సై వంశీధర్, కానిస్టేబుల్ సైదులు, శ్రావణ్, కోటేశ్వరరావు, రవి, సోమేశ్వరరావుకు, రివార్డు అందజేసే అభినందనలు తెలిపారు..

# చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం




మెదక్, ( 2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై రాజేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో టేక్మాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ రాజేష్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, ప్రిన్సిపాల్ సాయిల్, భారతి, పోలీస్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి

**: ప్రభుత్వ వైద్యాధికారి**



మెదక్, ( 2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల వ్యాప్తంగా చలి తీవ్రత నాలుగైదు రోజులుగా విపరీతంగా ఉన్న నేపద్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నార్సింగి మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్వాస సంబంధిత వ్యాధులు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు న్యూమోనియా, ఆయాసం తదితర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.

# నేతాజీ నగర్ రోడ్ల పరిస్థితిపై స్థానికుల ఆవేదన

రాజేంద్రనగర్, ,నవంబర్22(వుదయం ప్రతినిధి): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో నేతాజీ నగర్ నుండి సాయిబాబా నగర్ కు వెళ్ళే రహదారి పూర్తిగా అస్తవ్యస్థంగా మారింది. ఈ రహదారిపై డ్రైనేజీ నీరు నిలిచిపోయి గుంతలు ఏర్పడి, ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు మరియు పాదచారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం స్థానికులు ఈ సమస్యను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవికిదక్కిన ఆరుదైన గౌరవం

**డాక్టరేట్ పొందిన బుడగం మంజుల దేవికి అభినందనల**



భద్రాచలం ,నవంబర్22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి బుడగం మంజులా దేవికి అరుదైన గౌరవం లభించింది..”సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్’’ అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన తీతీస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలు బి మంజుల దేవికి కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టోరేట్ ప్రధానం చేశారు.పరిశోధకురాలు డాక్టర్ బి మంజులాదేవి పరిశోధన ఆధారంగా లింగ అణచివేత, పేదరికం, సామాజిక స్థాయి పెరుగుదల కోసం పోరాటం, పాత విలువలతో కొత్త విలువల మధ్య మెలుకువ వంటి అంశాలు ప్రతిబంబించటమే కాక భారతీయ సాంస్కృతిక సంక్లిష్టత, చారిత్రక సంఘటనలు, వర్గ విభజన వంటి విభిన్న అంశాలను ఈ రచనలు ప్రతిపాదించాయని,

## జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద వివిధ ఆరోగ్య పథకాల క్రింద ఉన్న ఖాళీలను భర్తీచేయడానికై అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22( వుదయం ):జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఆరోగ్య పథకాల క్రింద ఉన్న ఖాళీలను భర్తీచేయడానికై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవి. దరఖాస్తు ఫారం మరియు నోటిఫికేషన్ వివరాల కొరకు జగిత్యాల జిల్లా అధికారిక వెబ్సైట్ https://jagtial.telangana.gov.in నుండి పొందగలరు. అర్హులైన అభ్యర్థులు పూర్తి చేసిన నిర్ధిష్టమైన దరఖాస్తు ఫారం దరఖాస్తు రుసుము డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో District Medical & Health Officer, Jagtial పేరున జత చేస్తూ తేది 22-11-2024 ఉ. 10-30 గం.ల నుండి 28-11-2024 సా. 5.00 గం.ల లోపు కార్యాలయ పని దినములలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, రూమ్ నంబర్ 226 , సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము ( IDOC ), జగిత్యాల నందు సమర్పించగలరు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడును మరియు గడువు తేదీ తర్వాత ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబడవు. తపాలా జాప్యానికి జిల్లా నియామక కమిటీ, జగిత్యాల జిల్లా ఎలాంటి బాధ్యత వహించదు.

# నిరుపేదలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డ



రాయపర్తి నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం పెర్కవేడు, మొరిపిరాల కాట్రపల్లి కొండూరు కేశపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, 75 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లి పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి, బిక్షపతి,లి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి

– జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి శ్రీనివాసరావు



పాపన్నపేట ,నవంబర్22(వుదయం ప్రతినిధి): ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని మెదక్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని అరికెల మరియు నార్సింగి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఏపీఎం సాయిలు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ బోధనకు ఉపాధ్యాయుని పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నిజాంసాగర్, నవంబర్ 22(వుదయం ప్రతినిధి):తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఆదేశానుసారం నిజాంసాగర్ మండలంలోని మోడల్స్కూల్ అచ్చంపేట్లో ఫిజిక్స్ 1 బోధనకు హావర్లీ బేసిక్స్ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పీజీటీ ఫిజిక్స్ బోధించుటకు పీజీ, డిగ్రీ బీఎడ్ టెట్ అర్హత కలిగి ఉండాలని, ఈనెల 23, 25వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 26న డెమో క్లాసు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటాం.....
- జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






నల్లగొండ నవంబర్ 22(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో దేశంలోనే అగ్రభాగాన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సంఖ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. దాన్యం సేకరణలో గతంలో అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్యలను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని, ధాన్యంతో పాటు, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. ఎందులోనూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం వెనుకబడి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలపై తమకు అభిప్రాయాన్ని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సరైన విధంగా వినియోగించుకునేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ ద్వారా సాధ్యమైనన్ని కేంద్ర నిధులను జిల్లాకు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 92 ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా జిల్లా ప్రజలు పొందే లబ్ది తక్కువగా ఉందని, అయితే ఈ కమిటి ద్వారా పూర్తిస్థాయిలో నిధుల వినియోగానికి కృషి చేసేందుకు జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల ద్వారా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి నిధులు తీసుకొస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు.వ్యవసాయంపై సమీక్ష సందర్భంగా ఆయిల్ పామ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ,నాగార్జున సాగర్,తుంగతుర్తి,నకిరేకల్,దేవరకొండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,కుందూరు జైవీర్ రెడ్డి,మందుల శామ్యూల్, మాట్లాడుతూ ధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా చూడాలని కోరారు. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ ఆయిల్ పామ్ తోటల పెంపకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు మనసుపెట్టి అవగాహన కల్పిస్తే ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు మంచి అవకాశం కలుగుతుందని, ఎక్కడ వీలైతే అక్కడ ఆయిల్ పామ్ తోటలు పెంచాలని ,ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని, దేశంలో ఎక్కువగా వరి పండిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే కాంట్రాక్టర్ రద్దు చేస్తామని ఆయన పతంజలి స్వచ్ఛంద సంస్థను హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఆయా విషయాల పై జరిగిన సమీక్ష సందర్భంగా మాట్లాడారు. పౌరసరఫరాలు, ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ ,జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# సిపిఎం మండల మహాసభ డిమాండ్ .

## కోరగడ్డ నిర్వాసితుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం








భద్రాచలం ,నవంబర్22(వుదయం ప్రతినిధి): సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులు అవుతున్న పేదల కోసం మరో సమస్యలు పోరాటానికి ప్రజలను సమాయత్తం చేస్తామని నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. సిపిఎం చర్ల మండల తొమ్మిదవ మహాసభ శ్రీనివాస కళ్యాణ మండపంలో అమరజీవి సీతారాం ఏచూరి నగర్ కుంజా చిన్నక్క ప్రాంగణంలో జరిగింది. మహాసభను ప్రారంభిస్తూ అన్నవరపు కనకయ్య మాట్లాడారు. ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వేలాది మంది పేద కుటుంబాలను సీతమ్మసాగర్ లో ముంచటం అన్యాయమని వారు కోల్పోతున్న లంక భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తాలుపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం మూలన పడిపోయిందని దానికోసం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని, ప్రాజెక్టును ఆధునికరించాలని డిమాండ్ చేశారు .చర్ల మండలానికి సాగునీటి వనరులు కల్పించే వద్దిపేట చెక్ డాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూగోదావరిముంపు గ్రామాల ప్రజలకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాటాల ఫలితంగానే మూడు గ్రామాలకు సంబంధించిన గోదావరి ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, అనేక గ్రామాల్లో పోడు సమస్య పైన సిపిఎం పోరాడి విజయం సాధించిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో హాస్పటల్ సమస్య మీద సిపిఎం కృషివల్లనే డాక్టర్లు వచ్చారని తెలిపారు. మండల అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12,500 కూలి బందు పథకాన్ని మహిళలకు ప్రకటించిన 2500 ఆర్థిక సహాయం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు పొందిన పోడు సాగుదారులకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయాన్ని, కల్పించి వ్యవసాయ బోర్లను మంజూరు చేయాలని మండలంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చర్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మహాసభ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి శ్రీనివాస కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన పార్టీ నాయకులు కార్యకర్తలకు, అభ్యుదయ వాదులకు మహాసభ సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది. మహాసభకు పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్ పి సమ్మక్క, అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి మండల కార్యదర్శి మచ్చా రామారావు ,మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి రాధాకుమారి, దొడ్డి హరినాధ వర్మ, పామర్ బాలాజీ ,బందెల చంటి పార్టీ నాయకులు నవీన్ వరలక్ష్మి ,షారోని, నాగేశ్వరరావు ,కాంతయ్య రాంబాబు, శ్యామల చంద్రం. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ క్లినిక్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ...



కుత్బుల్లాపూర్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బండారి లేఔట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన “రమేష్ క్లినిక్స్” ను నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ జ్యోతి నర్సింహా రెడ్డి, డాక్టర్. ఎర్రభోతు రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నూతన పరిజ్ఞానం అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన రమేష్ క్లినిక్స్ ప్రేమే లక్ష్యంగా సేవయే మార్గంగా మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారి లేఔట్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, 27వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ బాబు, మహిళా నాయకులు లక్ష్మి కుమారి, సోమేశ్వరి, డాక్టర్.ఎర్రభోతు రమేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠాలు బోధించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



సూర్యాపేట నవంబర్ 22(వుదయం) బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ తేజస్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ -2 ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు ను బోధించారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను పరిశీలించి చూచి వ్రాత బాగుందని మెచ్చుకున్నారు. పది పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తేలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన శాలను సందర్శించి అక్కడ చేస్తున్న వంటలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వంటశాలలో ఉన్న స్టాకు వివరాల రిజిస్టర్ను పరిశీలించారు .పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ ను పరిశీలించి అదనంగా టాయిలెట్స్ నిర్మాణం కొరకు చేసిన ప్రతిపాదన మేరకు టాయిలెట్స్ మొదలు పెట్టకపోవడంపై డిఈ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి టాయిలెట్స్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉదయశ్రీ, ఆర్ మురళీకృష్ణ, ఏ వెంకన్న, ఏ రమేష్, వంట మనిషి దుర్గమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ను కలిసిన పిట్లం ఏఎంసీ చైర్మెన్





నిజాంసాగర్, నవంబర్ 22(వుదయం ప్రతినిధి): పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్కుమార్ శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మహమ్మద్నగర్ మండలంలో 50,000 ఎంటీఎస్ నాబార్డ్ గోదాం మరియు వ్యవసాయ మార్కెటింగ్ శిక్షణ కేంద్రం నిర్మించుటకు 15 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని వారు కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా సివిల్ సప్లై డీఎంను కలిసి గున్కుల్, అచ్చంపేట, మల్లూరు, సొసైటీ పరిధిలోని వరి ధన్యాం కొనుగోలులో లారీల కొరత బాగా ఉందని, వెంటనే లారీలను ఏర్పాటు చేసి సకాలంలో రైతుల ధన్యాం తరలించేలా ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మహమ్మద్నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రెడ్డి తదితరులున్నారు.





# బిజినెస్



## 12ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన టాటా-మహీంద్రా

భారతదేశపు అతిపెద్ద కార్ల కంపెనీ మారుతీ సుజుకి ఇండియా, రెండవ అతిపెద్ద కార్ కంపెనీ హ్యుందాయ్ మోటార్స్ ఇండియా పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ కంపెనీలు BYD, Citroen వంటి కొత్త కంపెనీల నుండి మార్కెట్లో సవాలును ఎదుర్కొంటున్నాయి. మహీంద్రా, టాటా వంటి కంపెనీలు మార్కెట్లో అద్భుతమైన పురోగతిని సాధించాయి. 12 ఏళు ్లగా కొనసాగుతున్న రికార్డులు బద్దలయ్యేలా తయారైంది ప్యాసింజర్ వాహనాల మార్కెట్ పరిస్థితి. మారుతీ సుజుకి ఇండియా, హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్యాసింజర్ వెహికల్ కేటగిరీలో అమ్మకాలు నిరంతరం క్షీణిస్తున్నాయి.

దీంతో ఆయా కంపెనీల మార్కెట్ వాటా కూడా తగ్గిపోయింది. ఒకప్పుడు ఇవి రెండు మార్కెట్‌లో అత్యంత ఆధిపత్య బ్రాండ్‌లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మొదటి అర్ధభాగం (ఏప్రిల్-సెప్టెంబర్) డేటాను పరిశీలిస్తే, మార్కెట్ వాటా పరంగా, మారుతీ హ్యుందాయ్ గత 12 సంవత్సరాలలో కనిష్ట స్థాయికి పడిపోయాయి. ఇది ప్యాసింజర్ వెహికల్ మార్కెట్లో వినియోగదారుల మారుతున్న డిమాండ్, ఆప్షన్లు మారుతున్నా వైనాన్ని చూపిస్తున్నాయి. పరిశోధనా సంస్థ జెఫరీస్ నివేదిక ప్రకారం.. మారుతీ, హ్యుందాయ్ మార్కెట్ వాటా మొదటి అర్ధభాగం(మొదటి ఆరు నెలలు)లో తగ్గింది, ఇదే సమయంలో మహీంద్రా, టయోటా, టాటా మార్కెట్ వాటా భారీగా పెరిగింది. ఇది మాత్రమే కాదు, మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా మార్కెట్ షేర్ ఆల్ టైమ్ హైకి చేరుకుంది. మార్కెట్ వాటాను పరిశీలిస్తే, మహీంద్రా మొదటి అర్ధ భాగంలో 12.5 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇప్పటి వరకు ఇదే అతని అత్యుత్తమ ప్రదర్శన. అదే




సమయంలో, టాటా మోటార్స్ అద్భుతమైన పురోగతిని కనబరిచింది. టాటా మోటార్స్ మార్కెట్ వాటా 13.3 శాతంగా ఉంది. అయితే, ఇది 2022-23లో 14 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది, ఇది దాని 11 సంవత్సరాల రికార్డు గరిష్టం. అయితే, దేశంలోని ప్యాసింజర్ వాహన పరిశ్రమకు పెద్ద సవాలుగా మారిన దేశం నుంచి కార్ల ఎగుమతి ఎలా తగ్గుతోందో కూడా నివేదికలో ప్రస్తావించారు.

## నగరానికి ఊపిరి పోస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు



దేశంలో చాలా మంది ఇప్పుడు పెట్రోల్, డీజిల్ వాహనాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని చూస్తున్నారు. గత కొన్ని నెలల గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కంపెనీలు కూడా ఈ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అయితే, ఎలక్ట్రిక్, పెట్రోల్ వాహనాల ప్రయోజనాల గురించి చాలా మంది అయోమయంలో ఉన్నారు. మరీ ముఖ్యంగా, మైలేజ్/రేంజ్ ఈ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. అందుకే ఏది కొనాలో తెలియక చాలామంది తికమకపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారి సంఖ్య ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్యం కారణంగా.. ప్రభుత్వాలు, ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనేలా ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై భారీగా సబ్సిడీలు ఇవ్వడంతో సామాన్యులు సైతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీని మరోసారి పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈవీలను కొనుగోలు చేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని పొడిగించే అవకాశం ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి. అదే జరిగితే ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి భారీ ఊరట లభిస్తుందని చెప్పవచ్చు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం చెల్లుబాటు గడువు ముగిసినప్పటికీ, ఈవీల వినియోగాన్ని పెంచడానికి కేంద్రం ఇప్పటికే ఈ పథకం చెల్లుబాటును అనేక సార్లు పొడిగించింది. ప్రస్తుతం, ఈ పథకం మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంది. ఫేమ్ సబ్సిడీ పథకం చెల్లుబాటును ఈ ఆర్థిక సంవత్సరం తర్వాత పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఎత్తివేయడంతో ఈ రంగానికి సరికొత్త ఊపిరి పోసినట్లు అయింది.

## బంగారం రుణాలకు ఇక ఈఎంఐ పేమెంట్స్

అత్యవసర పరిస్థితుల్లో తలెత్తే ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒక్కోసారి బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవాల్సి వస్తుంది. బంగారం తాకట్టు రుణాలు సురక్షితమైనా.. ఈ రుణాలను వాయిదాలపై చెల్లించే ఫెసిలిటీ లేదు. ఈ నేపథ్యంలో బంగారం రుణాలను ఈఎంఐల్లో చెల్లించే పద్ధతిని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణాల మంజూరు విషయంలో అవకతవకలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నదని వార్తలొచ్చాయి. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. లోన్ టెన్యూర్ పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించే విధానమే బుల్లెట్ పేమెంట్. అలా కాకుండా గడువుకు ముందే నిధులు



అందుబాటులో ఉంటే అసలూ వడ్డీ చెల్లించి రుణ గ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకునే సౌకర్యం ఉంటుంది.

బంగారం రుణాల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆర్బీఐ ఇటీవల గుర్తించింది. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గుర్తించింది. అందువల్లే బంగారం తాకట్టుపై రుణాలకూ ఈఎంఐ ఆప్షన్ అమల్లోకి తెచ్చే విషయం పరిశీలిస్తున్నామని ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నట్లు సమాచారం. గత సెప్టెంబర్ 20కల్లా బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం రుణాలు మంజూరు చేశాయని ఆర్బీఐ గణాంకాలు పేర్కొంటున్నాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14.6 శాతం ఎక్కువ.

## వరుస నష్టాలకు బ్రేక్..

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా ఏడు సెషన్లలో నష్టాలను చవిచూసిన మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరించడంతో వరుసగా నష్టాలను చవిచూశాయి. బ్లూచిప్ స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రాణించడం, ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు సానుకూలంగా మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా లాభాల్లో కొనసాగింది. నిఫ్టీ సైతం దాదాపు 600 పాయింట్ల వరకు చేరింది. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 77,548.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఒకదశలో 77,411.31 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 78,451.65 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 239.38 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 64.70 పాయింట్ల లాభంతో 23,518.50 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ట్రెంట్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్ టాప్ గెయినర్స్‌గా ఉండగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్,



ఎన్‌బీఐ, హిండాల్కో నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా, ఆటో, రియల్టీ 1-2.5 శాతం, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి.

## రెండు వారాల్లో రూ.5 లక్షల కోట్లు సంపాదించిన ఎలాన్ మస్క్..!

ఎలోన్ మస్క్‌కి నవంబర్ నెల చాలా ప్రత్యేకమైనది. గత రెండు వారాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుండి అతని నికర విలువ రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. అంటే 62 బిలియన్ డాలర్లు. మంగళవారం కూడా అతని నికర విలువలో 13 బిలియన్ డాలర్ల పెరుగుదల కనిపించింది. 3 సంవత్సరాల క్రితం అంటే నవంబర్ 2021లో ఎలోన్ మస్క్ అత్యధిక నికర విలువ కలిగిన రికార్డు బద్దలవుతుందా లేదా అనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. అప్పుడు ఎలోన్ మస్క్ నికర విలువ 340 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఇది 326 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఎలోన్ మస్క్ తన సొంత రికార్డును బద్దలు కొట్టడంలో కేవలం 14 బిలియన్ డాలర్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. ప్రస్తుతం ఎలోన్ మస్క్ నికర విలువకు సంబంధించి ఎలాంటి గణాంకాలు కనిపించాయో కూడా తెలుసుకుందాం. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, నవంబర్ 19 న ఎలోన్ మస్క్ నికర విలువలో $12.9 బిలియన్ల పెరుగుదల ఉంది. ఆ తర్వాత



అతని మొత్తం నికర విలువ 326 బిలియన్ డాలర్లుగా మారింది. విశేషమేమిటంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ సంపద ప్రస్తుత సంవత్సరంలో 97.2 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుతం ఆసియాలోనే అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ వద్ద కూడా ఇంత సంపద లేదు. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ ప్రస్తుతం 95 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన రెండు వారాల్లోనే ఎలోన్ మస్క్ సంపదలో 62 బిలియన్ డాలర్లు అంటే రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుదల కనిపించడం. నవంబర్ 5న ఎలోన్ మస్క్ మొత్తం నికర విలువ 264 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అప్పటి నుండి అతని నికర విలువ $62 బిలియన్లు పెరిగింది. ఎలోన్‌మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు అతిపెద్ద మద్దతుదారు అని నిపుణులు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో మస్క్ రాజకీయ నిధులు కూడా సమకూర్చారు. అటువంటి పరిస్థితిలో ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా షేర్లలో పెరుగుదల ఉంది.

## రూ.10,20 నాణేలు తీసుకోకుంటే మూడేళ్ల జైలు శిక్ష..!

చాలా మంది దుకాణదారులు 10,20 రూపాయల నాణేలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఇవి నకిలీవని, చెల్లవంటూ దుకాణాదారులతో పాటు ఇతరులకు కూడా తీసుకోవడం లేదు. ఈ నాణేలు చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వం, ఆర్బీఐ, బ్యాంకులు పదేపదే చెబుతున్నప్పటికీ చాలా మంది వీటిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. తాజాగా మరోజారీ ఆర్బీఐ హెచ్చరిక జారీ చేసింది. ఈ నాణేలు తీసుకోకపోతే చట్టరీత్యా నేరమని మీకు తెలుసా? మీరు అలాంటి వ్యక్తులపై కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా నాణేలను స్వీకరించడానికి నిరాకరిస్తే (నాణెం చెలామణిలో ఉంటే) అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. అతనిపై ఇండియన్ కరెన్సీ యాక్ట్, ఐపీసీ సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంకుకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీని తర్వాత, దుకాణదారుడు లేదా నాణేలను స్వీకరించడానికి నిరాకరించిన వారిపై చర్యలు తీసుకోవచ్చు. భారతదేశంలో రూ.10 నాణెం విడుదలైన రెండు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టబద్ధమైన కరెన్సీగా స్వీకరించేందుకు సంకోచిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో రూ.10 నాణెం తీసుకోని వారు మూడు సంవత్సరాల జైలుకు గురవుతారు అని హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో బ్యాంకులు కూడా ప్రజల్లో, వ్యాపారాల్లో రూ.10 కాయిన్లపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో హోటల్స్, క్యాంటీన్లు రూ.10 నాణెం తీసుకోవడం ప్రారంభిస్తున్నాయి. అయినా చాలా మంది తీసుకోవడం లేదు.



# జాతీయం – అంతర్జాతీయం

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహించడం ఓ చారిత్రాత్మిక మైలురాయి

మొట్టమొదటిసారిగా స్టట్‌గార్ట్‌లోని ఫుట్‌బాల్ మైదానంలో టీవీ9 నెట్‌వర్క్ ఈ తరహా కార్యక్రమం ఒకటి నిర్వహించడం చారిత్రాత్మకం అని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా కొనియాడారు. క్రీడలు కేవలం ఆట మాత్రమే కాదు.. ఓ జట్టు నిర్మాణం అవుతుంది, భాగస్వామ్యాలు సైతం ఏర్పడతాయి. అలాగే వ్యక్తుల మధ్య సంబంధాలు ఏర్పడుతాయని మంత్రి అన్నారు.భారతదేశం, జర్మనీ వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. జర్మనీ ఇంజనీరింగ్ ఎక్సలెన్స్‌కు పెట్టింది పేరు. దీనిని స్టట్‌గార్ట్‌లో చూస్తున్నాం. పోర్షే, మెర్సిడెస్ బెంజ్ లాంటివి ఇక్కడ ఉన్నాయి. భారతదేశం కూడా ఈ సూత్రాన్ని అనుసరిస్తోంది. భారతదేశ జనాభాలో 70 శాతం మంది 35 ఏళ్ల లోపు వారే. భారత్, జర్మనీలు తమ బంధాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గత 10 ఏళ్లలో భారతదేశం ఎంతగానో రూపాంతరం చెందింది. 1920లో జర్మనీలో భారతీయ కమ్యూనిటీకి చెందిన కొన్ని వందల మంది ఉన్నారని, నేడు వారి సంఖ్య లక్షలకు చేరుకుందని చెప్పారు. భారతీయులమైన మనం మన సత్తాను ప్రపంచానికి చూపిస్తున్నామని జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. భారతదేశ సామర్థ్యం, జర్మనీ నైపుణ్యం కలిసి ప్రపంచానికి కొత్త ఉదాహరణను అందించగలవు. నేడు జర్మనీలో 50 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, దీనివల్ల భారత్, జర్మనీల మధ్య బంధం బలపడుతుందన్నారు కేంద్రమంత్రి. దీనికి కారణం భారతదేశంలోని 4 స్తంభాలు. అవే ప్రజాస్వామ్యం, జనాభా, డేటా, డిమాండ్. ప్రధాని మోదీ నాయకత్వంలో గత దశాబ్దంలో భారతదేశం పూర్తిగా అభివృద్ధి చెందింది. గత 6 దశాబ్దాల్లో భారత్



సాధించలేనిదంతా సాధించింది. టెలికాం గురించి మాట్లాడినట్లయితే, ఒక దశాబ్దంలో, ఇంటర్నెట్ వినియోగదారులు 250 మిలియన్ల నుంచి 970 మిలియన్లకు పెరిగారు. బ్రాడ్‌బ్యాండ్ 60 మిలియన్ల వినియోగదారుల నుంచి 924 మిలియన్ల వినియోగదారులకు పెరిగింది. ప్రస్తుతం భారతదేశంలో 1.16 బిలియన్ల మొబైల్ సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

సింధియా మాట్లాడుతూ, రవీంద్రనాథ్ ఠాగూర్ జర్మనీకి చాలాసార్లు వెళ్లారు. భారతదేశంలోని శాంతినికేతన్‌ను సందర్శించాల్సిందిగా ఆయన ఇక్కడి ఆలోచనాపరులను, తత్వవేత్తలను ఆహ్వానించారు. భారతదేశం, జర్మనీ మధ్య సంబంధపరమైన ఆలోచనలు, సాహిత్యం, ఆవిష్కరణల మార్పిడి సంబంధాలు ఉన్నాయి. గత దశాబ్దకాలంలో ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం గొప్ప విజయాలు సాధించింది.

## ఒప్పందాలు రద్దు చేసుకున్న కెన్యా

నైరోబి : అమెరికాలో గౌతమ్ అదానీపై కేసు నమోదైన నేపథ్యంలో అదానీ గ్రూపుతో అన్ని ఒప్పందాలను కెన్యా రద్దు చేసుకుంది. దేశంలో ప్రధాన విమానాశ్రయం నిర్వహణను అప్పగించడంతో సహా అదానీ గ్రూపుతో అన్ని ఒప్పందాల రద్దు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను కెన్యా అధ్యక్షులు విలియం రుటో గురువారం ఆదేశించారు. విద్యుత్ సరఫరా లైన్ల నిర్మాణం కోసం అదానీ గ్రూపునకు చెందిన ఒక యూనిట్‌తో దేశ ఇంధన మంత్రిత్వ శాఖ గత నెలలో సంతకం చేసిన 736 మిలియన్ డాలర్ల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ఒప్పందాన్ని కూడా రద్దు చేయాలని అధికారులను అధ్యక్షులు ఆదేశించారు. ప్రజలను ఉద్దేశించిన ప్రసంగంలో రుటో ఈ విషయాలను వెల్లడించారు. 'ఇంధన మంత్రిత్వ శాఖతోపాటు పెట్రోలియం, రవాణశాఖలకు చెందిన సంస్థలను అదానీ గ్రూపుతో అన్ని ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని ఆదేశించాను' అని రుటో తెలిపారు. దర్యాప్తు సంస్థలు, భాగస్వామ్య దేశాలు ఇచ్చిన కొత్త సమాచారం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## నెతన్యాహుకు ఐసిసి అరెస్టు వారంట్

అమెస్టర్‌డామ్ : గాజాలో యుద్ధ నేరాలకు, మానవాళి వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారంటూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌లకు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్టు వారంట్లు జారీ చేసింది. హమాస్ నేత ఇబ్రహీమ్ అల్ మాస్రికి కూడా అరెస్టు వారంటు జారీ అయింది. నెతన్యాహు, గాలంట్‌లు గాజాలో అమానుష రీతిలో మారణకాండకు పాల్పడ్డారని, ఆహారం, నీరు వంటి మౌలిక అవసరాలను కూడా అందనివ్వకుండా అమానవీయ చర్యలకు దిగడంతో వేలాదిమంది ప్రజలు మరణించారని న్యాయస్థానం పేర్కొంది. ఇందుకు అవసరమైన సాక్ష్యాధారాలను కూడా గుర్తించామని పేర్కొంది. గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడలేదంటూ ఇజ్రాయిల్ ఈ వారంట్లను తోసిపుచ్చింది. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి, అందుకు ప్రతిగా గాజాలో ఇజ్రాయిల్ నరమేధం నేపథ్యంలో నెతన్యాహు, గాలంట్‌లను అరెస్టు చేయాలని ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ మే 20న కోరారు.

## సంక్షోభంలో కాప్ 29 చర్చలు!




బాకూ : వాతావరణ మార్పుల వల్ల తలెత్తుతున్న సంక్షోభాలను, విపత్తులను ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేయాలని భావిస్తున్న నూతన వాతావరణ నిధి ప్యాకేజీపై గురువారం తెల్లవారు జామున విడుదల చేసిన ముసాయిదాను ఐక్యరాజ్య సమితి వాతావరణ ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రతి ఒక్క దేశమూ తిరస్కరించింది. ఈ ముసాయిదా ఖరారుకు చాలా దూరంలో వుందని, తగు సూచనలు, సలహాలు అందజేయాల్సిందిగా అన్ని దేశాలను కోరామని కాప్29 అధ్యక్షవర్గం పేర్కొంది. ఏకాభిప్రాయం పొందే లక్ష్యంతో మరికొన్ని మార్పులు, చేర్పులు చేసి, సవరణలతో మరో కొత్త ముసాయిదాను రూపొందిస్తున్నామని ప్రకటించింది. రోజురోజుకు పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో ఏటా కనీసం 1.3 లక్షల కోట్ల డాలర్లు అవసరమవుతాయని వర్ధమాన దేశాలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

2009లో ఇచ్చిన 100 బిలియన్ల డాలర్ల హామీ కంటే ఈ మొత్తం కనీసం 13 రెట్లు ఎక్కువ. సంపన్న దేశాలు ఇంకా అధికారికంగా మొత్తాన్ని ప్రతిపాదించనప్పటికీ ఆ మొత్తం ఏటా 200 బిలియన్ల నుండి 300 బిలియన్ల డాలర్ల వరకు వుండేలా చూసుకోవాలని యురోపియన్ యూనియన్ దేశాలు చర్చిస్తున్నట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు సూచనప్రాయంగా తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న కాప్ 29 సదస్సు లక్ష్యం జీరోగా మిగిలిందని కొలంబియా పర్యావరణ మంత్రి సుశానా మహ్మద్ వ్యాఖ్యానించారు. ఇక్కడ సంపన్న దేశాల వద్ద నిధులు లేకపోవడం సమస్య కాదని, వారు భౌగోళిక రాజకీయాలకు పాల్పడుతుండడమే సమస్యగా వుందని ఆమె వ్యాఖ్యానించారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు ప్రతినిధుల నుండి మీడియా నుండి పరిశీలకుల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మెరుగైన ఫలితం లేకుండా బాకూ నుండి వదిలివెళ్ళేది లేదని జి 77 స్పష్టం చేసింది. వాతావరణ నిధిని అంతర్జాతీయ పెట్టుబడుల లక్ష్యంగా మార్చాలని సంపన్న దేశాలు చేస్తున్న ప్రయత్నాలను జి 77 అధ్యక్షులు అదోనియా అయెబరె తీవ్రంగా నిరసించారు.

## బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడానికి కారణం ఇదే



TV9 యొక్క న్యూస్9 గ్లోబల్ సమ్మిట్ జర్మనీలో ప్రారంభమైంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ 'భారత్ – జర్మనీ సుస్థిర అభివృద్ధి కోసం రోడ్‌మ్యాప్'పై తన అభిప్రాయాలను సమ్మిట్‌లో వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, జర్మనీ – భారతదేశ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం తరపున, జర్మనీ ప్రజలను స్వాగతిస్తున్నానన్న మంత్రి.. గత ఐదేళ్లలో ప్రపంచం మూడు ప్రధాన ఇబ్బందులను చూసిందన్నారు. వీటిలో కోవిడ్, ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య వివాదం ప్రపంచ ప్రజలను కలవరానికి గురి చేసిందన్నారు.

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, 2024 ప్రజాస్వామ్య దేశాలు ఎన్నికలను చూసిన సంవత్సరం. భారతదేశంలో కూడా ఆరు నెలల క్రితం ఎన్నికలు జరిగాయి. భారతదేశంలో 968 మిలియన్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు. ప్రపంచం డిజిటల్ యుగం వైపు వేగంగా దూసుకుపోతోందన్నారు. టెక్నాలజీ విషయంలో భారత్‌కు చాలా అవగాహన ఉందన్న కేంద్ర మంత్రి, దీని ఫలితమే అతి పెద్ద ప్రజాస్వామ్యం గల భారతదేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కేవలం 5 గంటల్లోనే వెలువడ్డాయన్నారు కేంద్ర మంత్రి అశ్విని. మారిన గ్లోబల్ డిజిటల్ వాతావరణం మధ్య, భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి రావడం పెద్ద విషయమని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మోదీ ప్రభుత్వ విధానాలు, పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ఇది తెలియజేస్తోందన్నారు.

ప్రపంచం డిజిటల్ యుగం వైపు వేగంగా దూసుకుపోతోందన్నారు. టెక్నాలజీ విషయంలో భారత్‌కు చాలా అవగాహన ఉందన్న కేంద్ర మంత్రి, దీని ఫలితమే అతి పెద్ద ప్రజాస్వామ్యం గల భారతదేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కేవలం 5 గంటల్లోనే వెలువడ్డాయన్నారు కేంద్ర మంత్రి అశ్విని. దేశంలో యొక్క నంబర్–1 న్యూస్ నెట్‌వర్క్

### అదానీని అరెస్టు చేయండి

న్యూఢిల్లీ: అదానీ గ్రూపు పాల్పడిన అవకతవకలన్నింటిపై స్వతంత్ర సంస్థతో పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని, అమెరికా ప్రాసిక్యూటర్లు అందజేసిన ఆధారాల ప్రాతిపదికన అదానీపై వెంటనే కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన జారీ చేసింది.గౌతమ్ అదానీ మరో ఆరుగురిపై అమెరికా కోర్టులో అక్కడి న్యాయశాఖ దాఖలు చేసిన నేరారోపణ పత్రంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భారత ప్రభుత్వ అధికారులకు ముడుపులు చెల్లించడంలో గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలకు ప్రమేయం వుందంటూ తీవ్రమైన నేరాభియోగాలు వున్నాయి. సౌర విద్యుత్ సరఫరా కోసం రాష్ట్రాలు లేదా ప్రాంతీయ విద్యుత్ పంపిణీ కంపెనీలతో విద్యుత్ విక్రయానికి సంబంధించి అక్రమ ఒప్పందాలతో ముందుకు సాగడానికి భారత ప్రభుత్వ అధికారులకు రూ.2,029 కోట్లు ఇవ్వజూపారని లేదా ఇస్తామని హామీ ఇచ్చారని ఆ అభియోగ పత్రం పేర్కొంటోంది. అదానీలు అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించారనే ఆరోపణలపై అమెరికాలో ఈ కేసు నమోదైంది. ప్రభుత్వ అధికారులకు ఇవ్వజూపిన, వాగ్దానం చేసిన ముడుపులకు సంబంధించిన నిర్దిష్ట వివరాలను అందజేసిన సాగర్ అదానీ నుంచి సాక్ష్యాధారాలను కూడా సేకరించినట్టు అభియోగపత్రం పేర్కొంది.

## అరెస్టు చేయాల్సిందే



అవినీతికి పాల్పడిన గౌతమ్ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అదానీపై అమెరికాలో కేసు నమోదు నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ గురువారం ఉదయం మాట్లాడుతూ అదానీని అరెస్టు చేసి, సెబీ చైర్‌పర్సన్ మాధబిపురి బచ్‌పై విచారణ జరిపించాలని అన్నారు. అదానీ భారతీయ, అమెరికన్ చట్టాలను ఉల్లంఘించినట్లు ఇప్పుడు స్పష్టంగా నిర్ధారణైందని చెప్పారు. ప్రధాని మోడీ 'ఏక్‌హైతో సేఫ్‌హై' నినాదాన్ని ప్రస్తావిస్తూ భారత్‌లో ప్రధాని మోడీ, అదానీ కలిసున్నంతవరకు సురక్షితంగా ఉంటారని ఎద్దేవా చేశారు. సోమవారం నుండి ప్రారంభంకానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని చెప్పారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు ప్రతిపక్షాలు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. 'మోడీ ప్రభుత్వం అదానీని రక్షిస్తున్నందున భారత్‌లో అదానీని అరెస్ట్ చేయడం లేదా విచారణ చేపట్టడం జరగదని నేను హామీ ఇవ్వగలను' అని రాహుల్ అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంది అన్న అంశంతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లోనూ విచారణ జరగాలని చెప్పారు. ఢిల్లీ ఇంధన రంగంలోకి ప్రవేశించాలనే అదానీ గ్రూప్ ప్రయత్నాలను అడ్డుకున్నామని ఆప్ తెలిపింది. గురువారం మీడియాతో ఆప్ ఎంపి సంజరు సింగ్ మాట్లాడుతూ 'అదానీ గ్రీన్ ఎనర్జీ గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ వంటి పలు రాష్ట్రాల్లో పవర్ సప్లై కాంట్రాక్టులు దక్కించుకుంది. ఢిల్లీ ఎలక్ట్రిసిటీ మార్కెట్‌లోకి ప్రవేశించాలని ప్రయత్నించింది. అప్పటి సిఎం కేజ్రీవాల్ ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు' అని తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని చెప్పారు.

## కాగ్ అధిపతిగా కె.సంజయ్ మూర్తి ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ : కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)గా రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారి కొండ్రు సంజయ్ మూర్తి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగ్ అధిపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్ మూర్తి నిలిచారు. 1996లో కాంగ్రెస్ నుంచి అమలాపురం మాజీ ఎంపిగా ఎన్నికైన కెఎస్ఆర్ మూర్తి కుమారుడు సంజయ్ మూర్తి. 1964 డిసెంబర్ 24న జన్మించిన ఈయన, మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1989లో ఐఎఎస్‌లో హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. ఆ తరువాత కేంద్ర సర్వీసుల్లోకి వచ్చిన ఆయన, 2021 సెప్టెంబర్ నుంచి ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేశారు. వచ్చే నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సిన ఆయనకు కాగ్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. ఆయన ఈ పదవిలో గరిష్టంగా ఆరేళ్లు కానీ, ఆయనకు 65 ఏళ్ల వయసు వచ్చే వరకు కానీ కొనసాగుతారు.

## న్యాయవ్యవస్థను పునరుద్ధరిస్తాం

కొలంబొ : గత ప్రభుత్వ తప్పులను పరిష్కరించి, న్యాయవ్యవస్థను పునరుద్ధరిస్తామని శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిసనాయకె పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. గురువారం ఉదయం నూతన ప్రభుత్వంతో కొలువుదీరిన పార్లమెంటునుద్దేశించి దిసనాయకె ప్రసంగించారు. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) పార్టీ పొదుపు వాగ్దానానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. సైనిక గన్ సెల్యూట్, మోటార్ బైక్ కవాతు వంటి అధికారిక లాంఛనాలకు దూరంగా నిరాడంబరంగా దిసనాయకె పార్లమెంటులోకి ప్రవేశించారు. చట్టం ముందు అందరినీ సమానంగా, జవాబుదారీగా ఉండేలా న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తామని అన్నారు. గతంలో నేరాల వల్ల ప్రభావితమైన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థపై రాష్ట్రపతి దృష్టిసారించారని అన్నారు. ప్రభుత్వంలో కొనసాగేందుకు అన్ని పార్టీల విశ్వాసాన్ని



నిలబెట్టుకునేందుకు యత్నిస్తామని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థతో ఒప్పందాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. తమపార్టీ సాధించిన అఖండ విజయం తర్వాత మొదటి సెషన్ ఇది అని అన్నారు. నవంబర్ 14న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 225 స్థానాలకు గాను 159 స్థానాల్లో ఎన్‌పిపి విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## గాజాలో కాల్పుల విరమణ తీర్మానానికి అమెరికా వీటో

గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని ఇతర 14 కౌన్సిల్ సభ్యులు రాజీకి వచ్చే ప్రయత్నాలకు గండి కొడుతున్నారని ఆరోపిస్తూ అమెరికా వీటో చేసింది. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో అమెరికా రాయబారి అమోస్ హొచ్‌స్టెయిన్ ముందస్తుగా నిర్ణయించబడిన సమావేశానికి ముందు ఇజ్రాయిల్‌తో ఏదైనా ఒప్పందంలో పూర్తి కాల్పుల విరమణ జరగాలని, "లెబనాన్ సార్వభౌమాధికారాన్ని రక్షించాలని" హిజ్బుల్లా నాయకుడు నయీమ్ ఖాస్సెమ్ డిమాండ్ చేశారు. ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ హాస్పిటల్ డైరెక్టర్ మాట్లాడుతూ పోషకాహార లోపం ఉన్న 17 మంది పిల్లలు ఈ సదుపాయానికి వచ్చారని, వారికి చికిత్స చేయడానికి సామగ్రి లేదు. ఇజ్రాయెల్ దళాలు భవనంపై కాల్పులు జరుపుతు న్నాయి. వ్యక్తులను లేదా మందులను లోపలికి అనుమతించడం లేదు. అక్టోబర్ 7, 2023 నుంచి గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహౌమంలో కనీసం 43,985 పాలస్తీనియన్లు చనిపోయారు. 104,092 మంది గాయపడ్డారు. ఆ రోజు హమాస్ నేతత్వంలోని దాడుల్లో ఇజ్రాయిల్‌లో 1,139 మంది మరణించారు. 200 మందికి పైగా బందీలుగా తీసుకున్నారు. గాజాపై యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో ఇప్పటివరకు కనీసం 3,558 మంది మరణించారు. 15,123 మంది గాయపడ్డారు. ఉత్తర గాజాపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో కనీసం 88 మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో 66 మంది బీట్ లాహియాలోని కమల్ అద్వాన్ హాస్పిటల్ సమీపంలో, 22 మంది గాజా సిటీలో ఉన్నారని అల్ జజీరా అరబిక్ రాసింది. ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ హాస్పిటల్ డైరెక్టర్ మాట్లాడుతూ, ఈ సదుపాయం పోషకాహార లోపంతో బాధపడుతున్న 17 మంది పిల్లలను పొందిందని, అయితే ఇజ్రాయిల్ దళాలు వైద్య సదుపాయంపై కాల్పులు జరిపి, చాలా మంది వ్యక్తులు, సామగ్రి ప్రవేశించకుండా నిరోధించడంతో వారికి చికిత్స చేయడానికి వనరుల కొరతను ఎదుర్కొంటున్నామని ఆయన చెప్పాడు.

# చక్కని ఆరోగ్యం

## షుగర్ పేషెంట్లకు ఈ ఆకు ఒక వరం



ప్రతి రోజూ ఒక జామకాయ తినటం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ వ్యాధిత్ బాధపడుతున్నవారు కచ్చితంగా రోజూ జామకాయ తినమని సూచిస్తున్నారు. అంతేకాదు.. జామకాయను పేదవాడి యాపిల్‌గా పిలుస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండి, అందరికీ అందుబాటు ధరలో లభిస్తుంది జామకాయ. కేవలం జామ కాయలే కాదు జామ ఆకులతో కూడా ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అన్ని కాలాల్లో అందుబాటులో ఉండే, ఈ జామ ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకులను రోజూ తీసుకోవడం వల్ల మధుమేహంలో మేలు చేస్తుంది. బ్లడ్‌షుగర్ అదుపులో ఉంటుంది. దీనిలో ఉండే ఫినోలిక్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ ఆకు రసంలో ఉండే యాంటీ హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను కూడా నియంత్రిస్తాయి. పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తుంది. జామ ఆకుల్లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఆకులను నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి కడుపు సమస్యలు వచ్చే అవకాశం తక్కువ. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కూడా జామ ఆకులను ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే ఇమ్యునిటీ పెరుగుతుంది. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం లాంటి చిన్న చిన్న సమస్యలను చాలా సులువుగా అధిగమించేలా రోగనిరోధకశక్తి పెంచుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది.

జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది.

## టైం లేదని బాత్రూంకి వెళ్లకుండా వాయిదా వేస్తున్నారా?



నేటి బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మందికి ఉదయాన్నే సరిపడినంత సమయం ఉండటం లేదు. దీనితో కనీసం ప్రశాంతంగా బాత్రూంకి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ అలవాటు అంత మంచిది కాదని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. బిజీ లైఫ్‌లో ఉదయం పూట టాయిలెట్‌కి వెళ్లేందుకు కూడా చాలా మందికి సమయం సరిపోదు. ఉదయం నిద్రలేచిన వెంటనే మలవిసర్జన చేయడం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇది మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చాలా మందికి తెలియదు. బాత్రూమ్‌కి వెళ్లేందుకు సమయం లేకపోవడం చాలా మంది వాయిదా వేస్తుంటారు. ఈ అలవాటు అంత మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పనిచేసే కార్యాలయంలో అపరిశుభ్రత కారణంగా ఆఫీసు మరుగుదొడ్లను ఉపయోగించడం చాలా మందికి అసౌకర్యంగా ఉంటుంది. దీంతో వారు మలమూత్రాలను బలవంతంగా ఆపేస్తుంటారు. ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం.. తరచుగా మూత్రాన్ని నిలుపుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొంతమంది పరిశుభ్రత కారణాలతో బహిరంగ మరుగుదొడ్లను ఉపయోగించడానికి ఇష్టపడరు. ఇలాంటి వారికి అనుకూలమైన వాతావరణం ఉండాలి. దీంతో వారు బాత్రూంకి వెళ్లరు. కాలక్రమేణా ఇదే అలవాటుగా మారుతుంది. అయితే కడుపులోని ప్రేగులు కూడా ఈ అలవాట్లకు అంతరాయం కలిగిస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఉబ్బరం, మలబద్ధకం కాకుండా, రెక్టల్ ప్రోలాప్స్‌కు కూడా కారణమవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రెక్టల్ ప్రోలాప్స్.. పురీషనాళం దిగువ భాగం, పెద్ద ప్రేగు దిగువ భాగం, జీర్ణవ్యవస్థ చివరిలో కండరాలు వెలుపలకు జారిపోయినప్పుడు సంభవిస్తుంది. ఇది తీవ్రమైన నొప్పి, అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఎక్కువ సమయం కడుపులో మూత్ర విసర్జన చేయకుండా నిలుపుకుంటే ఈ సమస్య సంభవిస్తుంది. దీంతో బాత్రూంకి వెళ్లినప్పుడు తీవ్రమైన నొప్పులతో పాటు మలద్వారం చుట్టూ పగుళ్లు ఏర్పడతాయని వైద్యులు చెబుతున్నారు. వృద్ధులలో కూడా అధిక ఒత్తిడి రక్తపోటును పెంచుతుంది. కాబట్టి ఇది మరింత ప్రమాదకరం. ఇది గుండెపోటు లేదా స్ట్రోక్‌కి కూడా దారితీయవచ్చు. ఎందుకంటే హేమోరాయిడ్ రోగులలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కనీసం 27 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం చెబుతోంది. హేమోరాయిడ్ రోగులలో గుండె జబ్బుల పెరుగుదలకు దారితీసే కారకాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ వచ్చేముందు కనించే లక్షణాలు



జీవనశైలి వ్యాధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ఒకటి. ఇది రావడానికి ముందు మన శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే ప్రమాదం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మెదడులోని ఒక భాగంలో రక్తప్రసరణ సరిగ్గా జరగనప్పుడు స్ట్రోక్ వస్తుంది. దీని లక్షణాలను ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్‌లో సంభవిస్తున్న అధిక మరణాల్లో స్ట్రోక్ ప్రధాన కారణం. మెదడులోని ఒక భాగంలో రక్తప్రసరణ సరిగ్గా జరగనప్పుడు స్ట్రోక్ వస్తుంది. దీని లక్షణాలను ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్‌లో సంభవిస్తున్న అధిక మరణాల్లో స్ట్రోక్ ప్రధాన కారణం. ప్రతి సంవత్సరం 795,000 కంటే ఎక్కువ మంది అమెరికన్లు స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. మెదడు కణాలు, కణజాలం దెబ్బతినడం వల్ల నిమిషాల్లో మరణిస్తున్నారు. అందువల్ల స్ట్రోక్ లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. మెదడులో రక్తం సరఫరా సరిగా లేకపోవడం వల్ల కణజాలం, కణాలు దెబ్బతింటాయి. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. దీని వల్ల శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి. స్ట్రోక్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఎంత త్వరగా చికిత్స అందిస్తే, అంత మెరుగ్గా ఆరోగ్యం ఉంటుంది. సరైన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రకాల నరాల వ్యాధులు సంభవిస్తున్నాయి. వాటిల్లో మైగ్రేన్లు, స్ట్రోక్స్, మూర్ఛలు, అనేక రకాల క్యాన్సర్లు, మెదడు కణితులు వంటివి వస్తున్నాయి. నేటి కాలంలో ఇవి చాలా సాధారణమైపోయాయి. ప్రతి సంవత్సరం 40 నుండి 50 వేల మంది బ్రెయిన్ ట్యూమర్‌తో మరణిస్తున్నారు. భారతదేశంలోని యువతలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గత 5 సంవత్సరాలలో 25 శాతం పెరిగాయి. చాలా కేసులు 25-40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులలో సంభవిస్తున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ వైపు మాత్రమే కాకుండా షుగర్, హై బీపీ వంటి జీవనశైలి వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. నిద్రలేమి, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, ఒత్తిడి, టెన్షన్ వంటి అనేక సమస్యలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి. వాయు కాలుష్యం కూడా బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయి. తలకు ఎలాంటి గాయాలు కాకుండా చూసుకోవాలి. అలాగే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ధూమపానం, ఒత్తిడిని నివారించాలి. సాధారణ వ్యాయామం కూడా చాలా అవసరం. వ్యాయామం, నడక మధుమేహం, ఊబకాయం, హై బీపీ, డైస్లిపిడెమియా మొదలైన వ్యాధుల నుంచి కాపాడుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే నరాల సంబంధిత వ్యాధులు దూరమవుతాయి. భారతదేశంలో ప్రతి సంవత్సరం 1 లక్షా 85 వేలకు పైగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదవుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒకరు స్ట్రోక్‌కు గురవుతున్నారు.



## మాటిమాటికీ ఆకలిగా అనిపిస్తుందా?

అనారోగ్యానికి ప్రధాన కారణం చక్కెర అధికంగా తీసుకోవడం. నిపుణులు కూడా అదే అంటున్నారు. అయితే చాలామంది దీనిని పెద్దగా పట్టించుకోరు. దీంతో ప్రతిరోజూ చక్కెర ఆహారాలు అధికంగా లాగించేస్తుంటారు. తద్వారా అధికంగా తీపి మీ శరీరంలోకి ప్రవేశిస్తుంది. తర్వాత అది రకరకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. చక్కెర ఎక్కువగా తినడం వల్ల మరింత ఆకలి వేస్తుంది. ఎందుకంటే ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అంతే త్వరగా పడిపోతుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. చక్కెర మీకు తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ మీ రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయినప్పుడు, అలసిపోయినట్లుగా మారి నీరసంగా అనిపిస్తుంది. అధిక చక్కెర కొవ్వుగా మారుతుంది. ముఖ్యంగా బొడ్డు చుట్టూ ఇది పేరుకుపోతుంది. దీంతో శరీరం అదనపు కేలరీలు కొవ్వుగా మారి కడుపు చుట్టూ నిల్వ చేస్తుంది. అంతే.. వేగంగా బరువు పెరిగిపోతారు. అధిక చక్కెర మొటిమలు, ఇతర చర్మ సమస్యలను కలిగిస్తుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది వాపుకు కూడా దారితీస్తుంది. చక్కెర నోటిలో బ్యాక్టీరియాను ఫీడ్ చేస్తుంది. ఇది మరింత కావిటీస్, దంత క్షయానికి దారితీస్తుంది. ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల మీ రక్తపోటు పెరుగుతుంది. మీ గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు హెచ్చుతగ్గులు రావడం మూడ్ స్వింగ్స్‌కు కారణం అవుతుంది. అంటే మూడీగా, ఆత్రుతగా లేదా చిరాకుగా అనిపిస్తుంది. అలాగే ఎక్కువ చక్కెర తినడం వల్ల స్వీట్లను ఎక్కువగా తినాలని అనిపిస్తుంది. చక్కెర మీ శరీరంలో మంటను కలిగిస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, ఇతర తాపజనక సమస్యలకు దారితీస్తుంది. చక్కెర మీ నిద్రకు కూడా భంగం కలిగిస్తుంది. దీంతో నిద్ర పట్టడం కష్టమవుతుంది. మీకు ఈ లక్షణాలలో దేనినైనా అనుభవిస్తే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి. అలాగే వెంటనే స్వీట్లు తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి. స్వీట్లు తినాలనుకున్నప్పుడు దానికి బదులు ఇతర పదార్థాలు తినడానికి ట్రై చేయాలి.

## ఆరోగ్యానికి మేలు చేసే ఎండు ఉసిరి



ఆరోగ్య సిరి అంటారు..ఎందుకంటే.. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు పదే పదే చెబుతుంటారు. ఉసిరిని తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సూచిస్తున్నారు. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఉసిరిని రోజూ తీసుకోవటం వల్ల మనలో రోగనిరోధక శక్తి బలపడుతుంది. సీజనల్ వ్యాధులైన జలుబు, గొంతునొప్పి వంటి సమస్యలకు మంచి చికిత్సగా పనిచేస్తుంది. అంతేకాదు..ఆరోగ్యంతో పాటు అందానికి కూడా ఉసిరి దివ్యౌషధంగా పనిచేస్తుంది. అలాంటి ఉసిరిని సీజన్ వచ్చేసింది. వీటిని పెద్దమొత్తంలో తెచ్చుకుని ముక్కలుగా చేసుకుని ఎండబెట్టి కూడా వాడుకొవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎండిన ఉసిరిని డయాబెటిస్ సహా అనేక వ్యాధులకు సహజ నివారణిగా వాడొచ్చునని చెబుతున్నారు.. ఉసిరిలో ఉండే విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి కావాల్సిన ఐరన్ శోషణలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి, కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. ఉసిరిలోని టానిన్లు రక్తస్రావ నివారిణిగా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లమేషన్ లక్షణాలను కలిగి ఉండే సమ్మేళనాలు. ఫైబర్ అధికంగా ఉండి జీర్ణక్రియ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. ఎండు ఉసిరిలోనూ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే పోషకాల గని అంటారు. బాగా ఎండిన ఉసిరిముక్కలు ఏడాది పొడవునా వాడుకోవచ్చు. ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉసిరిలో ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచటంతో పాటు ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి ఇది మెరుగ్గా పనిచేస్తుంది. కొల్లాజన్ కణజాలాన్ని రక్షించి, వృద్ధాప్య లక్షణాలని రాకుండా చూస్తుంది. ఉసిరికాయలలో యాంటీ ఏజింగ్ లక్షణాలతో పాటు, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఉంటాయి. ఎండిపోయిన ఉసిరి ముక్కల్ని తింటే, వృద్ధాప్య లక్షణాలు తగ్గించుకోవచ్చు. చర్మంపై ఏర్పడే ముడతలు, గీతలు వంటి వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గించడంలో సహాయపడవచ్చు. దీన్ని పొడిగా తయారు చేసుకుని, తేనె కలిపి కూడా తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. చర్మం పై ముడతలు రాకుండా ఉసిరి కాపాడుతుంది. ఉసిరి తీసుకోవటంతో నోటి పూతని తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవాళ్లు కూడా ఉసిరిని వాడడం మంచిది. షుగర్ ఉన్నవాళ్లు ఉసిరిని తీసుకుంటే అది వారికి దివ్య ఔషధంలా పనిచేస్తుంది. అంతే కాకుండా, బరువు తగ్గాలనుకునే వాళ్ళు ఉసిరిని తీసుకుంటే సులభంగా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.. ఉసిరిని మనం జ్యూస్ తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు.

## తెల్లజుట్టు నల్లగా మార్చడానికి హెయిర్‌డై అవసరం లేదు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవటం, హెయిర్ డై వాడుతూ సైడ్‌ఎఫెక్ట్స్‌తో ఇబ్బంది పడుతున్నారు. అలాంటివారికి ఓ బెస్ట్ హోం రెమిడీ ఉంది..మీకు అందుబాటులో ఉండే ఔషద మూలికలతో మీ తెల్ల జుట్టును సహజంగా నల్లగా మార్చేసుకోవచ్చు. ఇది మీ జుట్టుకు సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. జుట్టును మృదువుగా, నల్లగా చేస్తుంది. జుట్టు మూలాలను బలోపేతం చేయడంలో, జుట్టుకు పోషణ అందించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. జుట్టు నెరిసిపోవడం అనేది వయసు పెరిగే కొద్దీ ప్రతి ఒక్కరిలో జరిగే సహజ ప్రక్రియ. సాధారణంగా 30 ఏళ్ల తర్వాత జుట్టు బూడిద రంగులోకి మారుతుంది. వయసు పెరిగే కొద్దీ మెలనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. లేదంటే ఆగిపోతుంది. దీని వల్ల జుట్టు తెల్లగా మారుతుంది. మెలనిన్ తగ్గింపు ప్రభావం చర్మం, జుట్టు మీద కనిపిస్తుంది. మెలనిన్ తగ్గడం వల్ల జుట్టు రంగు రంగులోకి మారుతుంది. చర్మం తెల్లగా మారుతుంది. అయితే, చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం వెనుక జన్యుశాస్త్రం, హైపోథైరాయిడిజం, ప్రోటీన్, ఖనిజాల లోపం, విటమిన్ లోపం, బొల్లి, డౌన్ సిండ్రోమ్, కొన్ని వ్యాధులకు మందులు తీసుకోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి.చాలా మంది తెల్ల వెంట్రుకలు కనిపించకుండా ఉండేందుకు తరచుగా జుట్టుకు రంగులు వేస్తారు. ఇలా హెయిర్ డైని ఉపయోగించడం వల్ల జుట్టు మీద సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. హెయిర్ డై ఉపయోగించడం వల్ల మిగిలిన నల్లటి జుట్టు కూడా తెల్లగా మారుతుంది. ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయనే భయంతో కొంతమంది చిన్నవయసులోనే వచ్చిన నెరిసిన జుట్టుతో అలాగే జీవించడం మంచిదని అనుకుంటారు. మీరు కూడా జుట్టు నెరసిపోయిన జుట్టు సమస్యతో ఆందోళన చెందుతూ, హెయిర్ డై వాడితే ఏమవుతుందోనని భయపడుతూ ఉంటే, మీరు కొన్ని ప్రత్యేకమైన హోం రెమెడీస్ ఉపయోగించి మీ జుట్టుకు రంగు వేయవచ్చు. కొన్ని మూలికలు, కొన్ని ఔషధాలతో మీ జుట్టు తెల్లబడకుండా నిరోధించడంతోపాటు జుట్టును నల్లగా మార్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. ఇంట్లోనే జుట్టును నల్లగా మార్చుకోవడం ఎలాగో తెలుసుకుందాం. కరివేపాకు, ఉసిరి, బ్రహ్మి పొడి తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలు. ఔషధ గుణాలు పుష్కలంగా ఉండే కరివేపాకును తీసుకోవడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా జుట్టు నల్లబడుతుంది. కరివేపాకులో జుట్టును నల్లగా చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి.. కరివేపాకులో జుట్టుకు చాలా మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, ప్రొటీన్లు తగినంత మొత్తంలో ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణనిస్తాయి. కరివేపాకుతో పాటు ఉసిరికాయను ఉపయోగించడం వల్ల జుట్టు నల్లబడటంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఉసిరి జుట్టు మీద సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. జుట్టును మృదువుగా చేస్తుంది. జుట్టు మూలాలను బలోపేతం చేయడంలో, జుట్టుకు పోషణ అందించడంలో ఉసిరి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బ్రహ్మి పొడిని బ్రెయిన్ టానిక్ అని కూడా అంటారు. ఈ పొడి జుట్టు మీద మ్యాజిక్‌లాంటి ప్రభావాన్ని కలిగిస్తుంది. దీన్ని జుట్టుకు ఉపయోగించడం వల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. క్రమంగా జుట్టు నల్లగా మారుతుంది.

# సినిమా



## స్పీడుమీదున్న రామ్ పోతినేని

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం రాపో 22 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమా గురించి గ్యాప్ లేకుండా బ్యాక్ టు బ్యాక్ వార్తలను షేర్ చేస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఇప్పటికే ప్రీ లుక్‌తోపాటు మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సేను టీంలోకి స్వాగతం పలుకుతూ అప్‌డేట్స్ అందించారని తెలిసిందే. మేకర్స్ తాజాగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని కెమెరా స్విఛాన్ చేయగా.. హనురాఘవపూడి క్లాప్ కొట్టాడు. తొలి సన్నివేశానికి వెంకీ కుడుములు గౌరవ దర్శకత్వం వహించాడు. త్వరలో షూటింగ్ షురూ కాబోతుందని తెలియజేశారు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు కోసం ఎదురుచూస్తున్న రామ్‌కు మరి ఈ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.



## బచ్చలమల్లి అదృష్టవంతుడే!

ఇప్పటి రోజుల్లో సినిమా తీయడం సులభమే.. కానీ మార్కెట్ చేయడం, అమ్మడం నిర్మాతలకు పెద్ద టాస్క్‌గా మారింది. శాటిలైట్, ఓటీటీ హక్కులు అంత త్వరగా అమ్ముడుపోవడం లేదు. విడుదలకు ముందు సినిమా అమ్మేసి, నిర్మాత సేఫ్‌అయిపోవడం కంటే గొప్ప అదృష్టం, అంతకు మించిన విజయం లేదు. మరీ ముఖ్యంగా మధ్య తరగతి సినిమాలకు ఇది చాలా ముఖ్యం. ఈ విషయంలో.. 'బచ్చలమల్లి'దే అదృష్టం. అల్లరి నరేష్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. డిసెంబర్ 20న విడుదల చేయాలనుకుంటున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ఓటీటీ, థియేట్రికల్, శాటిలైట్, ఆడియో, ఇలా అన్ని రైట్స్ అమ్మేశారు. దాదాపు రూ.15 కోట్లతో పూర్తయిన సినిమా ఇది. రైట్స్ అన్నీ కలుపుకొంటే రూ.16 కోట్లు వచ్చాయి. అంటే విడుదలకు ముందే నిర్మాత టేబుల్ ప్రాఫిట్ అన్నమాట. 'బచ్చలమల్లి' ఫస్ట్ లుక్ పోస్టర్ బయటకు రాగానే సినిమాపై ఆసక్తి మొదలైంది. నరేష్ కొత్త గెటప్‌లో కనిపించారు. ఆ గెటప్‌లో ఆయన్ని ఎప్పటిదాకా చూడలేదు. ఈ సినిమానే తీసిన హాస్య మూవీస్ సంస్థ నుంచి వరుసగా మంచి సినిమాలే వస్తున్నాయి. నిర్మాత రాజేష్ దండా కూడా కథల్ని ఆచితూచి ఎంచుకొంటున్నారు. నాంది, సామజవరగమన, ఊరి పేరు భైరవకోన, 'ఇట్లు మారేడుమిల్లి నియోజక వర్గం' ఇలా అన్నీ డీసెంట్ సినిమాలే చేశారు. అందుకే.. 'బచ్చలమల్లి' కి మంచి మార్కెట్ వచ్చింది. డిసెంబర్ 20 కూడా మంచి డేటే. ఆ రోజున 'గేమ్ ఛేంజర్' రావాల్సివుంది. అది వాయిదా పడడంతో స్లాట్ ఖాళీగా దొరికింది. దాంతో ప్రమోషన్స్ వేగం పెంచాలని నిర్మాత భావిస్తున్నారు.




## ఇఫీ వేడుకల్లో సందడి చేసిన నాగచైతన్య - శోభిత

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోవాలోని పనాజీ వేదికగా 55వ భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకల్లో అగ్ర తారలు సందడి చేస్తున్నారు. టాలీవుడ్ స్టార్ నటుడు అక్కినేని నాగార్జున ఫ్యామిలీ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా కాబోయే జంట నాగచైతన్య శోభిత ఈ సినీ పండుగలో సందడి చేశారు. రెడ్‌కార్పెట్‌పై ఇద్దరూ ఫొటోలకు ఫోజులిస్తూ అందరి దృష్టినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఈ ఏడాది జరుగుతున్న ఇఫీ తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం అన్న విషయం తెలిసిందే. 8 రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేసిన నలుగురు ప్రముఖుల శత జయంతి వేడుకల సందర్భంగా వారికి నివాళులర్పించనున్నారు. అక్కినేని నాగేశ్వరరావు, రాజ్‌కపూర్, మధుర గాయకుడు మహమ్మద్ రఫీ, బెంగాలీ దర్శకుడు తపన్‌సిన్హాకు నివాళులర్పిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.




## మీరు ఊహించని అద్భుతం జరుగుతోంది

### ప్రియదర్శి సారంగపాణి జాతకం టీజర్

టాలీవుడ్ యాక్టర్ ప్రియదర్శి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సారంగపాణి జాతకం ఇంద్రగంటి మోహన కృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. రూపా కొడువయూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. మన జీవితం మొత్తం మన చేతిలోనే రాసి ఉంటుంది నాన్న. ఈ రోజు మధ్యాహ్నం నువ్వు.. నేను సారంగపాణి.. దేవిక కొడుకుని అంటుండగా.. మీరు ఊహించని అద్భుతం జరుగుతోంది.. అంటూ సాగే డైలాగ్స్ సారంగ పాణి జాతకం, జీవితం చుట్టూ తిరిగే ఫన్నీ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందని చెప్పకనే చెబుతున్నాయి. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేక అతని చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చే పరిపూర్ణ హాస్యరస కథాంశంతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాడు ఇంద్రగంటి మోహన కృష్ణ.



## సంతోషంగా ఉన్న ఒక్క ఫ్యామిలీనే చూశా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటి ఐశ్వర్య లక్ష్మి పొన్నియన్ సెల్వన్‌లో సముద్రకుమారిగా కనిపించి తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. మట్టి కుస్తీతో కూడా ఎంటర్‌టైన్ చేసింది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ భామ వ్యక్తిగత జీవితంలో పెళ్లికి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని అందరితో షేర్ చేసుకుంది. ఐశ్వర్య లక్ష్మి నటుడు అర్జున్ దాస్‌తో కలిసి ఉన్న ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్ ఉన్నారంటూ వార్తలు ఊపందుకున్నాయి. అయితే ఈ భామ రిలేషన్‌షిప్‌పై స్పష్టత ఇస్తూ.. తాము కేవలం స్నేహితులమేనని చెప్పింది. అంతేకాదు పెళ్లి పట్ల వ్యక్తిగత అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ విషయమై ఐశ్వర్యలక్ష్మి మాట్లాడుతూ.. నేను పెళ్లి చేసుకోవాలనుకోవడం లేదని చెప్పింది. నేను ఈ విషయాన్ని ఎక్కడైనా ఓపెన్‌గానే చెప్పాను. వివాహ వ్యవస్థపై నాకంత నమ్మకం లేదు. ఇది బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. నా చిన్నతనంలో తాళి, తులసి మాలలతో పెళ్లి చేసుకోవాలనుకున్నానంది. నా 34 ఏండ్ల వయస్సులో ఇప్పటికీ సంతోషంగా ఉన్న ఒక కుటుంబాన్ని మాత్రమే చూశాను. వాళ్లది మలయాళీ కుటుంబం కాదు. పెళ్లైన వారిలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఎదుగుదల లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. నేను ఎక్కువ జ్ఞానం సంపాదించినప్పుడు.. పెళ్లి నా జీవితంలో అవసరం లేదని అర్థం చేసుకున్నానంటూ చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఐశ్వర్యలక్ష్మి ప్రస్తుతం సాయిదుర్గతేజ్ నటిస్తోన్న %బాణు% 18లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మరోవైపు తమిళంలో మణిరత్నం-కమల్ హాసన్ కాంబోలో వస్తోన్న థగ్‌లైఫ్‌లో కీ రోల్ పోషిస్తోంది. దీంతోపాటు మలయాళంలో హలో మమ్మీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ పూర్తి చేసుకుంది.

# అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే



**హైదరాబాద్:** గౌతమ్ అదానీని అరెస్ట్ చేయాల్సిందేనని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు అదానీకే ఏ విధంగా దక్కుతాయని ఆయన ప్రశ్నించారు. 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి. అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి. అదానీని అరెస్ట్ చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా..? అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోదీ అక్రమాలు బయటపడతాయి. అందుకే అదానీని మోదీ అరెస్ట్ చేయరు. అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు. దేశంలో మాత్రం ఏ కేసు లేవు అని' రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.

ప్రతిపక్ష నేతగా ఈ అంశాన్ని.. లోక్‌సభలో లేవనెత్తుతాని రాహుల్ చెప్పారు. అదానీ నేరాలపై జేపీసీ విచారణ జరిపించాలన్న డిమాండ్ కొనసాగుతుందన్నారు. భారత సర్కారు గౌతం అదానీకి రక్షణగా నిలుస్తోందని, ఆయన్ను అరెస్టు చేయడం కానీ విచారణ చేయడం కానీ జరగదని గ్యారెంటీ ఇస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. గౌతం అదానీ ఎందుకు ఈ దేశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు వేల కోట్ల స్కామ్‌తో పాటు ఇతర కుంభకోణాల్లో ఆయన పాత్ర ఉన్నట్లు తెలిసినా ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని రాహుల్ గాంధీ అడిగారు. దేశంలోని ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారని, కానీ అదానీ మాత్రం పరారీ అవుతున్నట్లు ఆరోపించారు. ఈ అంశాన్ని ఎన్నాళ్ల నుంచో ప్రశ్నిస్తున్నామని, కానీ గౌతం అదానీని ప్రధాని మోదీ రక్షిస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. ఈ స్కామ్‌లో ప్రధాని మోదీ పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపించారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు గౌతం అదానీ ప్రయత్నించినట్లు నేరాభియోగం నమోదైంది. ఆ కేసులో అమెరికా కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

**అండగా మోదీ**

'గౌతమ్ అదానీ వెనక ప్రధాని మోదీ ఉన్నారు. అదానీని మోదీ కాపాడుతున్నారు. చిన్న చిన్న దొంగతనాలు చేసే వారిపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతారు. అదానీపై కేసులు పెట్టరు. అదానీ విద్యుత్ అవినీతిపై పార్లమెంటు సమావేశాల్లో లేవనెత్తుతాం. అదానీని అరెస్ట్ చేయరు. ప్రధాని మోదీ ఆయనకు రక్షణ కవచంగా నిలబడ్డారు అని' రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# 14,082 బీపీఎల్ కార్డుల రద్దు

**బళ్లారిలో 12,950, విజయనగర జిల్లాలో 1,132**

**దాదాపు మూడు వేల కార్డులు ఏపీఎల్‌గా మార్పు**



**బళ్లారి(బెంగళూరు):** బీపీఎల్(బిలో పావర్టీ లైన్) రేషన్ కార్డుల ఏరివేతలో భాగంగా బళ్లారి, విజయనగర జిల్లాల్లో అనర్హులుగా గుర్తించి 14,082 మంది కార్డులు రద్దు చేశారు. బళ్లారి జిల్లాలో మొత్తం 12,950 మంది అనర్హులు బీపీఎల్ కార్డులు పొందినట్లు గుర్తించి, రద్దు చేసినట్లు ఆహార పౌరసరఫరా అధికారులు తెలిపారు. ఇందులో ఆదాయ పన్ను చెల్లించే కుటుంబాలు 1,772 ఉన్నాయని, వారి కార్డులను ఏపీఎల్‌గా మార్పు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'కుటుంబ' సాఫ్ట్‌వేర్ ఆధారంగా ఆదాయ పన్ను చెల్లింపు దారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంవత్సరా దాయం రూ. 1.2లక్షలకు పైబడిన వారిని అనర్హులుగా గుర్తించి, కార్డులు రద్దు చేసినట్లు తెలిపారు.

బళ్లారి జిల్లాలో తాలూకా వారిగా పరిశీలిస్తే, బళ్లారి తాలూకా 5,431 మంది అనర్హులు వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 21 కార్డులు రద్దు చేయగా, మిగతా వాటి రద్దు ప్రక్రియ కొనసాగుతోంది. బళ్లారి గ్రామీణ ప్రాంతాల్లో 22 కార్డులు, కంప్లి 1,242 కార్డులు గుర్తించగా, వాటిలో ఇప్పటి వరకు 83 కార్డులు రద్దయ్యాయి. కురుగోడులో 348 కార్డులు, సండూరులో 2,775, సిరుగుప్ప 1,454 అనర్హుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు తేలిందన్నారు. జిల్లాలో 71మంది ప్రభుత్వ ఉద్యోగులు బీపీఎల్ కార్డులు పొందగా, ప్రస్తుతం వాటిని ఏపీఎల్ కార్డుగా మార్పు చేసినట్లు తెలిపారు. బళ్లారి తాలూకాలో 30, బళ్లారి రూరల్ 6, కురుగోడు 3, సండూరు 14, సిరుగుప్పలో 13మంది ప్రభుత్వ ఉద్యోగుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు ఆహార పౌరసరఫరా శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2012-2024 మధ్య కాలంలో 2,813మంది అనర్హుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు గురించి వారి నుంచి జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మృతి చెందిన వారిపేరుపై 3,576 కార్డులు ఉన్నట్లు గుర్తించి, రద్దు చేసినట్లు తెలిపారు. ఒక్క బళ్లారి నగరంలోనే 1,556 ఇలాంటి కార్డులను గుర్తించారు. కంప్లిలో 341, కురుగోడు 282,సండూరు 89, సిరుగుప్పలో 808 మృతిచెందిన వారిపై ఉన్న కార్డులు రద్దు చేశారు.

**ఆరు నెలలు రేషన్ పొందని కార్డులు సస్పెన్షన్**

జిల్లాలో బీపీఎల్ కార్డులు ఉన్న వారు వరుసగా ఆరు నెలల పాటు చౌకధరల ధాన్యం డిపోల నుంచి సరుకులు తీసుకోకపోతే వారి కార్డులు సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాంటివి ఇప్పటి వరకు 7488 కార్డులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. రేషన్ పొందక పోవడానికి సరైన కారణాలు చూపి ఆధారాలు అందజేస్తే సస్పెన్షన్ తొలగిస్తామని చెప్పారు.

**విజయనగర జిల్లాలో 1132 బీపీఎల్ కార్డుల రద్దు**

విజయనగర జిల్లాలో 1132 అనర్హుల కార్డులను రద్దు చేసినట్లు ఆహార పౌరసరఫరా అధికారులు పేర్కొన్నారు. ఆరు నెలలుగా రేషన్ పొందని 9,326 కార్డులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వీరితో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న 101 మంది, ఆదాయ పన్ను చెల్లించే 1,031 మంది బీపీఎల్ కార్డులను ఏపీఎల్‌గా మార్చినట్లు తెలిపారు. సుమారు మూడు నెలల పాటు జిల్లాలో కార్డుల ఏరివేత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పాక్‌లో ప్రయాణికుల వాహనాలపై ఉగ్రవాదుల కాల్పులు

పాకిస్థాన్‌లో ప్రయాణికుల వాహనాలపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 50 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో గురువారం ఈ ఘటన జరిగింది. బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కుర్రం జిల్లాలో కొన్ని కారణాల వల్ల ఓ కీలక రహదారిని కొన్ని వారాలపాటు మూసివేయగా, దానిని ఇటీవల తెరిచారు. ఈ మార్గంలోనే పరాచినార్ నుంచి పెషావర్‌కు ప్రయాణికులతో వెళు_న్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో బాధితుల సంఖ్య మరింత పెరగవచ్చని ప్రావిన్స్ చీఫ్ సెక్రటరీ నదీమ్ అస్లాం చౌద్రీ తెలిపారు.

## 10, 12వ తరగతి బోర్డు పరీక్షల తేదీలు విడుదల

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10, 12వ తరగతులకు సంబంధించి 2025 సంవత్సరానికి పరీక్ష తేదీలను ప్రకటించింది. ఇంతకుముందు %జదీూజు% బోర్డు చెప్పినట్లుగా విడుదల చేసిన తేదీషీట్ ప్రకారం %జదీూజు% బోర్డు 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న ప్రారంభమవుతాయి. మొదటి పేపర్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా ఉంటుంది. ఇది కాకుండా 10వ తరగతి బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 15, 2025న ఇంగ్లీష్ పేపర్‌తో మొదలవుతాయి. గత కొన్నేళ్ల సంప్రదాయానికి స్వస్తి చెప్పి ఈసారి ప్రధాన సబ్జెక్టులకు ముందుగా పరీక్షలు నిర్వహించాలని సీబీఎస్ఈ నిర్ణయించింది. 10వ తరగతి పరీక్షలు మార్చి 18 వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి.

# అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఫస్ట్..

### ఐజ్వాల్ లాస్ట్.. హైదరాబాద్‌లో ఏక్యూఐ లెవల్స్ ఎంతంటే..?



దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400కుపైనే నమోదవుతోంది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం వాయు నాణ్యత సూచీ 400 దాటడంతో గ్యాస్ ఛాంబర్‌గా మారింది. ఫలితంగా జనం ఊపిరిపీల్చుకునేందుకు తిప్పలు పడుతున్నారు. ఢిల్లీతోపాటు ఐదు ప్రధాన నగరాల్లో ఇవాళ (గురువారం) గాలి నాణ్యత పేలవమైన స్థాయిలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అత్యంత కాలుష్య నగరాల జాబితాలో (%వీశీర్ ్రాశీశ్రీశ్రీబ్‌వను జఅ%) ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 379తో తొలి స్థానంలో నిలిచింది. రాజధానిలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కూడా దాటాయి. ఇక ఢిల్లీ తర్వాత జైపూర్, ఛండీగఢ్ నగరాల్లో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఇక్కడ వరుసగా ఏక్యూఐ లెవల్స్ 235, 233గా నమోదయ్యాయి. ఐజ్వాల్, గువాహటిలో అత్యల్ప కాలుష్య స్థాయిలు ఉన్నాయి. ఇక్కడ ఏక్యూఐ రీడింగ్‌లు వరుసగా 32, 42గా నమోదయ్యాయి. ఇక్కడి ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరంగా జీవిస్తున్నారు.

**దేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ ఇలా ఉంది..**

ఢిల్లీలో ఏక్యూఐ లెవల్స్ 379తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. ఆ తర్వాత జైపూర్‌లో 235, ఛండీగఢ్‌లో 233, చెన్నైలో 223, భోపాల్‌లో 208, పాట్నా 205తో పూర్ కేటగిరీలో ఉన్నాయి. కోల్‌కతాలో 189, లక్నోలో 187, అహ్మదాబాద్‌లో 164, ముంబైలో 154, భువనేశ్వర్‌లో 150, హైదరాబాద్‌లో 122, రాయ్‌పూర్‌లో 116, బెంగళూరులో 104గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. ఇది మితమైన గాలి నాణ్యతను సూచిస్తుంది. తిరువనంతపురంలో గాలి నాణ్యత 57తో సంతృప్తికరంగా ఉంది. ఆ తర్వాత ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 32, గువాహటిలో 42 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటలకు ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 405గా రికార్డయ్యింది. ముండ్కాలో 413, బవానాలో 418, అశోక్ విహార్‌లో 414, ఐటీవోలో 355, జహంగీర్‌పురి 435, రోహిణి 407 రికార్డయ్యింది. నజఫ్‌గఢ్ 366, ఆర్‌కేపురం 387, పంజాబీ బాగ్ 407, సోనియా విహార్ 394, ద్వారకా సెక్టార్-8 వద్ద 401 నమోదైంది.

# బీహార్‌లో పట్టాలు తప్పిన దర్భంగా ఎక్స్‌ప్రెస్.. తప్పిన ప్రమాదం



బీహార్‌లోని బెట్టియాలో ఓ రైలు పట్టాలు తప్పింది ఆనంద్ విహార్ నుంచి దర్భంగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు బగాహ పోలీస్ జిల్లా హరినగర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. రైలులోని రెండు బోగీలు, ఇంజిన్ ఒక్కసారిగా పట్టాలు తప్పాయి. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం రాత్రి 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. గుర్తు తెలియని వ్యక్తులు వాక్యూమ్ బ్రేక్ వేయడం వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై ప్రభావం చూపింది. గోరఖ్‌పూర్ కాంట్ %-% నర్కటీయగంజ్ ప్యాసింజర్ రైలు ఏకంగా ఐదు గంటలు ఆలస్యమైంది. నార్కటియగంజ్ %-% గోరఖ్‌పూర్ సుమారు 10 గంటలు ఆలస్యంగా నడుస్తోంది.

## తొలిసారిగా కాగ్ పదవిలో తెలుగు వ్యక్తి



భారత ప్రభుత్వ వ్యవస్థల్లో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) అత్యంత కీలకమైనది. ప్రభుత్వాల ఆదాయ, వ్యయాలు, గణాంకాలపై కాగ్ పర్యవేక్షణ ఉంటుంది. ఈ నేపథ్యంలో, భారత నూతన కాగ్ గా కొండ్రు సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ఇవాళ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సమక్షంలో కాగ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటిదాకా గిరీశ్ చంద్ర ముర్మ కాగ్ గా బాధ్యతలు నిర్వర్తించారు. కాగా, సంజయ్ మూర్తి కాగ్ గా నియమితుడు కాకముందు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా వ్యవహరించారు. సంజయ్ మూర్తి ఏపీలోని కోనసీమ జిల్లాకి చెందిన వ్యక్తి. ఈ విశిష్ట పదవి చేపట్టిన తొలి తెలుగు ఐఏఎస్ అధికారిగా ఘనత అందుకున్నారు. సంజయ్ మూర్తి... అమలాపురం మాజీ ఎంపీ కేఎస్సార్ మూర్తి తనయుడు. కేఎస్సార్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరపున లోక్ సభ ఎన్నికల్లో గెలిచారు. సంజయ్ మూర్తి తండ్రి కేఎస్సార్ మూర్తి కూడా రాజకీయాల్లోకి రాకముందు ఐఏఎస్ అధికారిగా సేవలు అందించారు. కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి హోదాలో బాధ్యతలు నిర్వహించారు ఇక, సంజయ్ మూర్తి విషయానికొస్తే... 1964 డిసెంబరు 24న జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రులయ్యారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. సంజయ్ మూర్తి హిమాచల్ ప్రదేశ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకురావడంలో ఉన్నత విద్యా శాఖ కార్యదర్శిగా కీలకపాత్ర పోషించారు. వాస్తవానికి సంజయ్ మూర్తి ఐఏఎస్ గా వచ్చే నెలలో రిటైర్ అవ్వాల్సి ఉంది. అయితే, ఆయన అందించిన విశిష్ట సేవలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం కాగ్ గా కీలక పదవిలో నియమించింది.

## మోదీకి అరుదైన గౌరవం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరో అరుదైన గౌరవం దక్కింది. గయానా, డొమెనికా దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో ప్రధానిని సత్కరించాయి. ప్రస్తుతం గయానా పర్యటనలో ఉన్న మోదీ ఈ రెండు పురస్కారాలను అందుకున్నారు. ముందుగా డొమెనికా అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్ తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డు 'డొమెనికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో మోదీని సత్కరించారు. కొవిడ్ సమయంలో తమ దేశానికి మోదీ అందించిన సహాయ సహకారాలకు గానూ ఈ అవార్డును అందించారు. అదేవిధంగా గయానా కూడా తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ మోదీకి అందించారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును కోట్లాది మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రంగుమారుతున్న 'తుంగభద్ర' జలం



**కంప్లి(బెంగళూరు):** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీరు రోజురోజుకు రంగుమారుతోంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్?లో అల్పపీడనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈ కలుషిత నీటి వల్ల రబీ పంటలో కూడా దెబ్బతింటాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కొప్పాళ, విజయనగర, బళ్లారి, రాయచూరు జిల్లాలకు కూడా ఈ జలాశయం నుంచి తాగునీరు అందుతుంది. కలుషిత నీటి వల్ల ఎక్కడ అనారోగ్యానికి గురవుతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రైతు సంఘ నాయకులు సింధిగేరి గోవిందప్ప మాట్లాడుతూ జలాశయానికి పైభాగంలో ఉండే హరప్పనహళ్లి, హగరి బొమ్మనళ్లి, తదితర ప్రాంతాల్లోని కర్మాగారాలు వ్యర్థ పదార్థాలను జలాశయంలోకి వదులుతుండటం వల్ల నీరు కలుషితమై పచ్చరంగులోకి మారుతున్నాయన్నారు. దీని వల్ల ఇటు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అలాగే వేసవి సమయంలో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి జలాశయంలో నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే జలాశయం ఎదుటనే నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఎత్తివేత



దేశంలో 5.80 కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు 20.40 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తి అయినట్లు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా దేశంలో మొత్తంగా 80.60 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపింది. ఆధార్ ధ్రువీకరణ, ఈ-కేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా దేశవ్యాప్తంగా 5.80 కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించినట్లు వివరించింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌక ధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం తెలిపింది. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారులకు బయోమెట్రిక్ ధ్రువీకరణ పూర్తైనట్లు వెల్లడించింది. ఈ-కేవైసీ ప్రక్రియతో ఇప్పటి వరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయ్యిందని కేంద్రం తెలిపింది. డిజిటైజేషన్ కారణంగా పీడీఎస్?లో భారీ స్థాయిలో మార్పులు వచ్చినట్లు, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే కొత్త బెంచ్ మార్కును నెలకొల్పినట్లు అయ్యిందని కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా, ఆహార పదార్థాల సరఫరా విషయంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా ఓ వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌నూ రైల్వేలతో అనుసంధానం చేశామంటూ తెలిపింది. ఇక వన్ నేషన్ – వన్ రేషన్ కార్డు పథకం వల్ల లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరకులు తీసుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొంది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.